RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

KARIMNAGAR VOLUME:17 ISSUE:358 SATURDAY ,APRIL ,25,2026 PAGES:20 COST: 5 /-

కరీంనగర్ సంపుటి :17 సంచిక :358 శనివారం , ఏప్రిల్ 25, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెంగాల్‌లో జంగిల్ రాజ్

# ఖేల్ ఖతం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది - మిగతా2లో



## ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్ గౌడ్

### సిఎం రేవంత్ , మంత్రి పొన్నంల సంతాపం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ సమ్మె పై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. - మిగతా2లో





## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో

# విజయం బీజేపీదే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. - మిగతా2లో



## ఆకర్షణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికాలో శాశ్వత నివాసం కోరుకునే విదేశీయుల కోసం గతేడాది డిసెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం గోల్డ్ కార్డు స్కీమ్‌ను ప్రారంభించింది. కొత్త స్కీమ్ అమల్లోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటివరకూ కేవలం ఒక్కరికే గోల్డ్ కార్డు దక్కింది. ఈ విషయాన్ని అమెరికా - మిగతా2లో




## ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత



తెలంగాణ పత్రిక ప్రతినిధి

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకెళ్లేందుకు కార్మికులు యత్నించారు. నర్సంపేట డిపో వద్ద మృతదేహానికి నివాళులర్పిస్తామని చెప్పారు. అందుకు పోలీసులు - మిగతా2లో

## శంకర్ గౌడ్ మృతి విషాదకరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం తీవ్రంగా కలిచివేసిందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి పోస్ట్ చేశారు. శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అపాయింటెడ్ డే'గా ప్రకటించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. - మిగతా2లో



## తెలంగాణలో మరో కొత్త పార్టీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. నేడు కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. ఉదయం 10 గంటల కు కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి - మిగతా2లో




## ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన - మిగతా2లో

## ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా 10 థీమ్ లతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను ఆయా కార్యక్రమాల్లో - మిగతా2లో




## ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని - మిగతా2లో



## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

## ఆకర్షణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

-మొదటిపేజీ తరువాయి

ఈ విషయాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ పేర్కొన్నారు. అమెరికా కాంగ్రెస్ (చట్టసభలు) కమిటీకి ఈ వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. గోల్డ్ కార్డు కావాలనుకునే విదేశీయులు 1 మిలియన్ డాలర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు అదనం. అయితే, ఈ స్కీమ్‌కు డిమాండ్ అద్భుతంగా ఉందని మొదట్లో లుట్నిక్ చెప్పుకొచ్చారు. ఏకంగా 1.3 బిలియన్ డాలర్ల విలువైన వాటిని జారీ చేశామని అప్పట్లో అన్నారు. ఇందుకు భిన్నంగా ఆయన కేవలం ఒక్క గోల్డ్ కార్డును మాత్రమే జారీ చేశామని తాజాగా పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, వందల సంఖ్యలో గోల్డ్ కార్డు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని లుట్నిక్ కాంగ్రెస్ కమిటీకి చెప్పారు. వీసా కోసం జనాలు క్యూకట్టారని కూడా లుట్నిక్ అన్నారు. అధికారులు ఈ మధ్యనే పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని కూడా చెప్పారు. ఈ పథకం కింద ఎంపికైన వారికి కేవలం ఐదేళ్లల్లోనే పౌరసత్వానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభిస్తుంది.

## శంకర్ గౌడ్ మృతి విషాదకరం

-మొదటిపేజీ తరువాయి

'ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం మా హృదయాలను తీవ్రంగా కలిచివేసింది. సంస్థను కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన శంకర్ గౌడ్‌కు మా ఘన నివాళులు. హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాం. శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే బాధ్యత. ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడం వల్లనే ఈ దుస్థితి. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు కూడా అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు రేవంత్ రెడ్డి? ఇలా ఎంతమందిని బలి తీసుకుంటావు? ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ఆవేదనను పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించి, కార్మికుల్లో విశ్వాసం కల్పించాలి. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా, మీరు చేస్తున్న పోరాటానికి మేమంతా అండగా ఉన్నాం.

## ఆర్టీసీ సమ్మె పై ప్రభుత్వం నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చిందన్నారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసింది. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతో పాటు వారి సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైంది. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలి. ఆర్టీసీ కార్మికులు ముందుగానే నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని రామ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, భారతీయ జనతా పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసింది.

## ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

-మొదటిపేజీ తరువాయి

మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ఇప్పటివరకు పరిశుభ్రత-ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్యం, ఆరైవ్- ఆలైవ్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఈ నెల 26 వరకు సంక్షేమం పై కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 27 నుండి మే నెల 2 వ తేదీ వరకు పిల్లల భద్రత లో భాగంగా డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. మే 4 నుంచి 10 వరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అభివృద్ధికి విద్య దిక్సూచిగా నిలుస్తుందనే సంకల్పంతో మే నెల 11 నుంచి 16 వరకు విద్య యొక్క ప్రాధాన్యత, ప్రామాణిక విద్యను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పై విద్యార్థులు, తల్లిదండ్రులను చైతన్య వంతం చేస్తారు.

# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్ గౌడ్

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ సమ్మె పై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# బెంగాల్‌లో జంగిల్ రాజ్ ఖేల్ ఖతం

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

# ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత

-మొదటిపేజీ తరువాయి

మృతదేహాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేశారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోనకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యత్నించారు. దీంతో పోలీసులను వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తుండగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహా బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట డిపోకు తీసుకెళ్లకుంటే శంకర్ గౌడ్ ఆత్మ శాంతించదని అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకి శంకర్‌గౌడ్ మృతదేహాన్ని తరలించేదాకా కదిలేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శంకర్‌గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తీసుకెళితే అభ్యంతరం ఏంటని పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు అనవసరంగా అడ్డుకుని ఎందుకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ డిపోకు తరలించాలని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళి అర్పిస్తే నష్టమేంటన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి వరంగల్ పోలీస్ కమిషనర్ ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. అయితే శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్న కేంద్ర మంత్రి సూచించారు. 22 ఏళ్లపాటు నర్సంపేట ఆర్టీసీ డిపోలో శంకర్‌గౌడ్ సేవలందించారని, అక్కడికి తీసుకెళితేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆర్టీసీ కార్మికులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించ బోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రాచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బంధం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి.

# నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం





-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పక్కాగా పారదర్శకంగా జరగాలి
-శివాయపల్లి గ్రామంలో శుక్రవారం పండుగ వాతావరణంలో లబ్ధిదారుల ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం
-సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వారికి ఇల్లు మంజూరు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఏప్రిల్

నిరుపేదల సొంత ఇంటి కళను నెరవేర్చడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మెదక్ మండలం శివాయపల్లి గ్రామంలో శుక్రవారం పండుగ వాతావరణంలో లబ్ధిదారుల ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమంలో భాగంగా శివాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు తోట లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పక్కాగా పారదర్శకంగా జరుగుతుందన్నారు సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మల నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదలవారీగా నిధులు విడుదల చేస్తున్నారు. ఒక్కో గృహ నిర్మాణానికి ఐదు లక్షలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 750 ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, మిగిలిన వారు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 650 ఇండ్లు గృహప్రవేశాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హౌసింగ్ పీడీ మాణిక్యం, సర్పంచ్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పూర్తి సామర్థ్యంతో సత్తుపల్లి సి.హెచ్.పి నుండి బొగ్గు రవాణాకు తగు ఏర్పాటు

-ఇక్కడ నుండి రోజుకు 50 వేల టన్నుల వరకు బొగ్గు రవాణా జరపాలి.
-ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకు నుండి ఈ ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి.
-రవాణా సాధించాలి
-నైనీ బొగ్గు రవాణాకు ప్రత్యేక చొరవ చూపించాలి.
-సమీక్షా సమావేశంలో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24

ఏడాదికి కోటి టన్నులకు పైగా బొగ్గు రవాణా జరుపుతున్న జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో సాంకేతిక సమస్యలను అధిగమించి ఈ ప్లాంటు నుండి పూర్తి స్థాయిలో బొగ్గు రవాణా జరిగే విధంగా చూడాలని, సగటున రోజుకు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు అలాగే ఒడిశా లోని నైనీ బ్లాక్ నుండి ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, అలాగే బొగ్గు రవాణాలో తలెత్తిన అవరోధాలను అధిగమించాలని, స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజల సహకారంతో లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన ఈ రెండు కీలక అంశాల పైన ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. సత్తుపల్లి ఏరియా నుంచి ప్రతీ రోజు సుమారు 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉంటుందని, కోల్ బంకర్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించుకొని ఏరియా నుంచి బొగ్గు రవాణాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆయన తెలిపారు. సత్తుపల్లి ఏరియాలో గల జేవీఆర్-2 ఓపెన్ కాస్ట్ గని నుండి ఈ ఆర్థిక సంవత్సరం 11 మిలియన్ టన్నుల బొగ్గును, కిష్టారం ఓపెన్ కాస్ట్ గని నుండి 24 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, సగటున రోజుకు సుమారు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు జేవీఆర్ సి.హెచ్.పి నుండి వినియోగదారులకు రవాణా జరపాల్సిన అవసరం ఉంటుందని, కనుక సి.హెచ్.పి ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి తగు చర్యలను చేపట్టాలని ఛైర్మన్ ఆదేశించారు. ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సి.హెచ్.పి సంపూర్ణ వినియోగానికి చేపడుతున్న చర్యలను వివరించారు. కాగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకుకు ఈ ఏడాది 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించామని, బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా సమర్థంగా జరపాలన్నారు. అక్కడ కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తవడానికి కొంత సమయం పడుతుంది కాబట్టి ఈలోపు సమీపంలోని రైల్వే సైడింగులకు రోడ్డు మార్గం ద్వారా బొగ్గును రవాణా చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి సమీపంలోని రైల్వే సైడింగుల వరకు బొగ్గు రవాణా జరపడానికి తీసుకుంటున్న చర్యలను జనరల్ మేనేజర్ బైద్య వివరించారు. అలాగే ఈ గనిలో పనిచేయడానికి కావలసిన అధికారులు, కార్మికులు, సూపర్వైజర్ సిబ్బంది అవసరాన్ని కూడా ఆయన ఛైర్మన్ కు నివేదించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ & ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక









భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24

నైపుణ్యాభివృద్ధి అవగాహన సదస్సు లో భాగంగా ఏర్పాటు చేసిన నవమహిళా సాధికార కేంద్రం ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు విచ్చేసిన కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం అంకిత్ ఐ ఏ ఎస్. నవ లిమిటెడ్, పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా "99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక ". నైపుణ్యాభివృద్ధి అవగాహన సదస్సు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం అంకిత్ ఐ ఏ ఎస్ విచ్చేశారు. అతిధి అంకిత్ ఐ ఏ ఎస్ మాట్లాడుతూ ఈ రోజులలో యువతకి విద్యతో పాటు వృత్తి నైపుణ్యం అనేది ఎంతో అవసరం అని ఇలాంటి వృత్తి విద్య చేతి వృత్తిలలో శిక్షణ ఇస్తున్న మహిళలు రాష్ట్ర స్థాయిలో స్వంతగా వ్యాపారలను చేసుకోవం లో తమవంతు సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిధుల చేతుల మీదుగా టాలీ, వెల్డింగ్ యోగ్యత పత్రాలు తాటాకులతో బుట్టల తయారీ వల్ల వచ్చిన నగదు 63821/-చెక్కును అందచేయటం జరిగింది. అనంతరం ఎమ్. శ్రీనివాసరావు, మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి మాట్లాడుతూ 1975 లో నవభారత్ సంస్థ ప్రారంభించిన నాటి నుండి సంస్థ అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాలలో మౌలిక వసతులకు ఆనాడే శ్రీకారం చుట్టింది అని తెలిపారు. ఈ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 4600 మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని, నవ ఒకేషనల్ ఇన్స్టిట్యూట్ నందు 2000 మందికి పైగా శిక్షణ పూర్తి చేసుకున్నారు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో సి. పి. ఓ. కే సంజయ్ కుమార్. హెచ్. ఆర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి,ఇతర ప్రభుత్వ సిబ్బంది, సి. హెచ్ శ్రీనివాసరావు సి. ఎస్ ఆర్ మేనేజర్,నవ మహిళా ప్రతినిధి బృందం, నవ ఒకేషనల్ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ సమస్యపై కాలని వాసుల ఆందోళన

-వాహనాల అడ్డగింత,ఆందోళన తీవ్రం.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24

జగిత్యాల ఇందిరమ్మ అర్బన్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ లు ఉన్న డంపింగ్ యార్డ్‌లో ప్రతిరోజూ చెత్తను తగలబెడుతున్న నేపథ్యంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న దట్టమైన పొగ కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు.రోజుకు పలువురు చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారని, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించిన కాలనీవాసులు.ఇందిరమ్మ అర్బన్ కాలనీ పరిధిలోని రోడ్ నెంబర్ 11 వద్ద డంపింగ్ యార్డ్‌కు వెళ్లే చెత్త వాహనాలను అడ్డుకుని ఆందోళన చేపట్టారు. దీంతో కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగాయి.డంపింగ్ యార్డ్‌లో పనిచేసే సిబ్బంది ప్రజలతో వాగ్వాదాలకు దిగుతున్నారని ఆరోపించిన స్థానికులు,తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కో ఆప్షన్ విజేతలకు అడువాల జ్యోతి లక్ష్మణ్ సన్మానం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24

జగిత్యాల మున్సిపాలిటీలో జరిగిన కో-ఆప్షన్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులను మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కో-ఆప్షన్ సభ్యులు వీరబత్తిని పద్మజ,గట్టు సతీష్,అబ్దుల్ ఖాదర్ ముజ్జాహిథాని అభినందిస్తూ,వారి భవిష్యత్ సేవలు ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. సర్కార్ చేసిన హత్యే!

- రెండేన్నరేళ్లుగా తీరని అన్యాయం.. మనస్తాపంతోనే ఆర్టీసీ కార్మికుడి బలి
- పార్థివదేహాన్ని డిపోకు తీసుకెళ్లనివ్వకపోవడం దుర్మార్గం
- బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం, ఉద్యోగం ఇవ్వాలి: మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 24



కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ప్రాణాలను బలితీసుకున్నాయని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. శంకర్ గౌడ్ ఆత్మబలిదానంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన,ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని విమర్శించారు.అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేసి, కార్మికుల కష్టాలను తీరుస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ, రెండున్నరేళ్లుగా వారిని నిలువునా వంచిస్తోందని మండిపడ్డారు.ప్రభుత్వం చేస్తున్న నమ్మకద్రోహాన్ని, నిరంతర వేధింపులను తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆయన పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి తోటి కార్మికులు నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చాల్సింది పోయి, పోలీసులతో అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. తక్షణమే బాధితుడి కుటుంబానికి ఒక కోటి రూపాయల భారీ పరిహారం ప్రకటించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్ని విధాలా ఆదుకోవాలని.డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అప్పాయింటెడ్ డే'గా ప్రకటించి ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని, ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన స్పష్టం చేశారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలనీ ప్రార్థించారు.

## రామాయపల్లి లో మల్లారెడ్డి హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24



చిన్న శంకరంపేట మండలం రామాయపల్లి గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో రామయపల్లి పల్లి గ్రామ ప్రజలకు ఆరోగ్యపరమైన ఎటువంటి సమస్యలు ఉన్న ఉచిత వైద్య చికిత్స అందిస్తారని ప్రాథమిక చికిత్సలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ రేణుక తిరుపతి తెలిపారు ఈ వైద్య శిబిరం నిర్వహించిన మల్లారెడ్డి హాస్పిటల్ వారికి డాక్టర్స్ బృందానికి మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాగానుల్లా రేణుక తిరుపతి పంచాయతీ సెక్రెటరీ నర్సింలు మరియు ఉప సర్పంచ్ నీలవాని అలాగే వార్డు సభ్యులు ఎల్లమ్మల ఆంజనేయులు, ఆరుగొండ నందిని మహేష్, మహిపాల్. ఆంజనేయులు. మహేష్.మరియు పాలకవర్గం. ఆశ వర్కర్ మంజుల. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉత్సవాల్లో భాగంగా అధ్యయన ఉత్సవాలను వేద బ్రాహ్మణులు దెబ్బట సతీష్ కుమారఆచార్య వేద మంత్రోత్సవాలను ఉచ్చరిస్తూ, సకల పూజలు చేస్తూ, స్వామివారి గోత్రనామాలను స్మరిస్తూ, ఉత్సవ విగ్రహం మూర్తులను, దేవాలయ ప్రతిష్టాపన దేవత మూర్తులకు పూలమాలతో అలంకరణ చేస్తూ, సకల అభిషేకాలు చేస్తూ, అధ్యయన ఉత్సవాలను ఘనంగా జరిపారు.

## ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలి





-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, తెలంగాణ పత్రిక

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.వేములవాడ మండలం అనుపురం, బోయినపల్లి మండలం విలాసాగర్, జగ్గారావుపల్లి, కొదురుపాకలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

**రైస్ మిల్లుల్లో తనిఖీ**

బోయినపల్లి మండలం విలాసాగర్ లోని సస్య లక్ష్మి, స్వస్తిక్ ఇండస్ట్రీస్, జగ్గారావుపల్లిలోని సుహాస్ అగ్రో రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో డీజీపీ ప్రత్యేక పూజలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, తెలంగాణ పత్రిక

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం ఐపీఎస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న వెంటనే పోలీస్ బృందం గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) సమర్పించింది. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకంతో ఘనంగా స్వాగతం పలికారు.తరువాత స్వామివారి మండపంలో అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం చిత్రపటాన్ని డీజీపీకి అందజేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గీతే, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి డీజీపీ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన







-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్24, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని డీజీపీ బీ శివధర్ రెడ్డి తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో రూ.2 కోట్ల 50 లక్షలతో ఎకరం స్థలంలో ఆధునిక హంగులతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డీజీపీ బీ శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డీజీపీ బీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. మావోయిజం అంతమైందని స్పష్టం చేశారు. రాష్ట్ర పోలీసింగ్ లో నూతన మార్పులు తీసుకువస్తామని వెల్లడించారు. ప్రజల కేంద్రగానే సేవలు అందించేలా పోలీసులకు శిక్షణ ఇస్తామని, అదే స్థాయిలో విస్తృత సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ కోసం.. తమ కుటుంబ సంక్షేమం కోసం హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. హత్యలు, ఇతర కారణాలతో రాష్ట్రంలో ఎక్కువ మరణాలు జరగడంలేదని, రోడ్డు ప్రమాదాల్లోనే వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. పౌరులు బాగుంటే రాష్ట్రం.. దేశ అభివృద్ధి సాధ్యమని, ఇందులో భాగంగానే అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఉన్న నేపథ్యంలో వేములవాడలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, అలాగే భీమారంలో పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నానని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అండగా ఉంటున్నారని చెప్పారు.

**ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకం**

ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకమైనవి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అన్ని సెలవుల్లో వారు విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు ట్రాఫిక్ నియమాలు పాటించేలా పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి హోమ్ శాఖ నిర్వహిస్తూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు దాడులు చేస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఇటీవల ప్రారంభించామని గుర్తు చేశారు. అరైవ్.. అలైవ్ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. తాను కోరిన వెంటనే రుద్రంగికి సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ స్టేషన్ మంజూరు చేశారని వెల్లడించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని, మూలవాగు పై మూడో బ్రిడ్జి పనులు చేయిస్తున్నామని, రుద్రంగికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు అయిందని, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వేములవాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, అలాగే భీమారంలో పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, వేములవాడలో ఆలయ భద్రత సిబ్బంది సంఖ్యను పెంచాలని డీజీపీని కోరారు. రుద్రంగి, భీమారంలో రెవెన్యూ, మండల పరిషత్ భవనాలు ఇస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామి కావడం అదృష్టమని పేర్కొన్నారు.

**నూతన పోలీస్ స్టేషన్ ఎంతో కీలకం**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజలకు భద్రత.. మెరుగైన సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించామని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ, అధికార యంత్రాంగంతో కలిసి ఇటీవల జిల్లాలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు, మహా శివరాత్రి జాతర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించామని గుర్తు చేశారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జనవరిలో జాతీయ భద్రతా మాసోత్సవాలు నిర్వహించామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణలో భాగంగా జిల్లాలో ఇటీవల అరైవ్.. అలైవ్ కింద జిల్లాలో నో హెల్మెట్.. నో ఎంట్రీ అమలు చేస్తున్నామని, ఇప్పటికే అన్ని గ్రామాల సేఫ్టీ కమిటీలకు తెలిపామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

**నేరాల నియంత్రణ కోసం..**

జిల్లాలోని రుద్రంగి మండలం చిన్నదని, రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ తక్కువగా ఉందని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. మండల ప్రజల సహకారంతో మండల కేంద్రంలో నేరాల నియంత్రణ కోసం ఇటీవల హై క్వాలిటీ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మితమయ్యే ఈ పోలీస్ స్టేషన్ ద్వారా మండల ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే కాకుండా, ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషించనుందన్నారు. అరైవ్.. అలైవ్ కింద జిల్లాలోని ఆర్టీసీ, ప్రైవేట్ స్కూల్ బస్, ఆటో మున్సిపల్ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని, సీపీఆర్, ప్రాథమిక ఆరోగ్య చికిత్స పై అవగాహన కల్పించామని వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్లు పుష్పలత, జయంత్ కుమార్, సీఐ వెంకటేశ్వర్లు, సీఐ లు, ఎస్ఐలు, సర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు చేసుకోవద్దు ఆర్టిసి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
-కోలా శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలి
-ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం సరైన న్యాయం చేస్తుంది.
-ఆర్టీసీ కార్మికుల సమస్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం
-ఆర్టీసీ ఉద్యోగులు శాంతియుతంగా ఉండాలి.
-నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చొరవ తో శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా 10 లక్షలు ఎమ్మెల్యే సొంతంగా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం
-శంకర్ గౌడ్ కుటుంబంలోఒకరికి కార్పొరేషన్ లో ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు

నర్సంపేట ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణానికి చెందిన కోల శంకర్ గౌడ్ ఆర్టీసీ సమ్మెలో భాగంగా నిన్న ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడంతో ఈరోజు వారి కుటుంబ సభ్యులను ఆదుకోవడం కోసం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చొరవ తో ప్రభుత్వం నుండి 10 లక్షల రూపాయలు, స్వతహాగా ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబంలో ఒకరికి కార్పొరేషన్ లో ఉద్యోగం తో పాటు శంకర్ గౌడ్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా చొరవ తెలుసుకున్నారని ఈ సందర్భంగా శాసనసభ్యులు మాధవ రెడ్డి శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ శంకర్ గౌడ్ మృతి చెందడం బాధాకరమని మీ కుటుంబానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వ సహకారం అందిస్తామని ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు





ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు శాంతియుతంగా సమ్మె కొనసాగించాలని ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటుందని సరైన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ముత్తు జి పేట కౌన్సిలర్ వీణ విజేందర్ రెడ్డి, 29 డివిజన్ కౌన్సిలర్ వేముల సంధ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మైనార్టీ నాయకులు నిజాం కార్తీక్ ఉత్తమ్ రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే మోడీ కుట్రను తిప్పి కొట్టాలి

-నాలుగు నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి
-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

మాడ్గులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక):-

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి చట్టం యధావిధిగా అమలు చేయాలనీ నాలుగు నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగించాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మాడుగులపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించరు. అనంతరం వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి కూటమి ప్రభుత్వం పేదల కష్టజీవుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది 2005లో వ్యవసాయ కూలీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం రద్దుచేసి నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం వి బి జి రామ్ జి అనే కొత్తబిల్లు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తున్నది. మహాత్మా గాంధీ పేరు తొలగించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా 40% నిధులు ఇవ్వాలని డిమాండ్ పెట్టడం వల్ల భవిష్యత్తులో ఈ ఉపాధి పని కనుమరుగయ్యే విధానం కనబడుతుందని అన్నారు. ఇది పెద్ద కుట్ర దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని నిరసిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలు మొత్తం పట్టణాలలో కలిపి పట్టణాల అనే పేరుతో ఉపాధిహామీ పని రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యని వెంటనే ఈ విధానం రద్దుచేసి కార్పొరేషన్ పట్టణాలలో మున్సిపాలిటీ పట్టణాలలో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని



కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న తప్పుడు విధానాల ఫలితంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోవాలోకి వెళుతున్నదని అన్నారు. ప్రైవేటీకరణ తో ఆదాయం వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీలకు అమ్మేస్తున్నాడని దీని ఫలితంగా మరింత నిరుద్యోగం పెరిగిపోతుందని పారిశ్రామిక రంగం కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు, మరో వైపు గ్రామీణ ప్రాంతంలో కీలకంగా ఉన్న వ్యవసాయ రంగం బిజెపి ప్రభుత్వం కారణంగా దెబ్బతింటుందని కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే విధంగా చట్టాలను చేస్తున్నారని వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారనీ విమర్శించారు. దేశంలో 35కోట్ల మంది ఉన్న వ్యవసాయ కూలీలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టమును నిర్వీర్యం చేస్తూ సంవత్సరం సంవత్సరం నిధులు తగ్గించుకుంటూ కేంద్ర ప్రభుత్వం వస్తున్నది దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో కూలి పనులు దొరకగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వ్యవసాయ కూలీలు రైతులు నెట్టబడుతున్నారనీ తెలియజేశారు. ఈ తప్పుడు విధానాలను రద్దుచేసి శ్రామిక. రైతు వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడే చట్టాలను చేయాలని. జి రామ్ జి బిల్లు రద్దు చేయాలని పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పని కల్పించాలని మే 15వ తేదీన కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు, రేమిడాల పరశురాములు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శీను, సంగం మండల అధ్యక్షుడు వెంకటాచారి, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు కట్ట లింగారెడ్డి, కార్యదర్శి జూకూరి విజయ, ఉపాధి కూలీల సంఘం గ్రామ నాయకులు కట్టా స్వాతి, మేడం సరిత, నీలం లింగయ్య, కోదూరు భద్రమ్మ, పుల్లెముల యాదమ్మ, ఆవుల సైదమ్మ, బొబ్బలి నాగరాజు, ఇండ్ల కళ్యాణి పోలబోయిన యల్లమ్మ, మాచర్ల జానమ్మ, ఆవుల రాములు, గాదె దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న డీఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనయేత్రీ ఫౌండేషన్

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక):-

విధి నిర్వహణలో తనదైన ముద్ర వేసుకున్న డీఎస్పీ రాజశేఖర్ రాజు రాజకీయాలకతీతంగా, ముఖ్యంగా మాదకద్రవ్యాలు పై బాగా ఫోకస్ పెట్టి, యువతను వాటికి దూరం గా అవగాహన కల్పిస్తూ నిస్వార్థంగా నిజాయితీగా పనిచేశారని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా మునీర్ అహ్మద్ షరీఫ్ వ్యాఖ్యానించారు. మిర్యాలగూడ డివిజన్ లో తన అమూల్యమైన సేవలందించి, తనదైన ముద్ర వేసుకుని నేడు బదిలీపై వెళ్తున్న డీఎస్పీ రాజశేఖర రాజు ని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా మునీర్ అహ్మద్ షరీఫ్ మరియు జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు మరదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర రాజు మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ స్థాపించి తనదైన శైలిలో సామాజిక సేవలు అందిస్తున్న మునీర్ తో తమ అనుబంధం మరచిపోలేనిదని అన్నారు. గతంలో జనయేత్రి కార్యక్రమాల్లో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ లో శాంతి భద్రతలను కాపాడటంలో గౌరవ డీఎస్పీ రాజశేఖర రాజు సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ బదిలీపై వెళ్ళడం అనేది వారి జీవితంలో మరో ఉన్నతమైన స్థానానికి వెళ్ళేదిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్



షరీఫ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పోగుల సందీప్, నల్గొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోజు యాదగిరి, మరియు ఫౌండేషన్ కుటుంబ సభ్యులు షాహిర్, రఫీ, సైలాని బాబా, గోపి, మరియు జర్నలిస్ట్ సామాజిక వేత్త వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

-ముధోల్ సీడీపీవో సరోజని

ముధోల్: 24ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ముధోల్ సీడీపీవో సరోజని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషన్ పక్వాడ(పోషన్ అభియాన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లల పోషణ అనీమియా నియంత్రణ ఆరోగ్యకరమైన అంశాలను వారి దృష్టికి సారించాలన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు వివిధ రకాల పోషకాహారాలపై వివరించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో గర్భిణుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత పై వివరించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు సలహాలు సూచనలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఉమా, మీనా, నికిత, సలోక్య, పోషన్ అభియాన్ బీ సి రోజా, యూడీసీ విజయ్ కుమార్, నాలుగు మండలాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## కామారం తండా అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24

చిన్నశంకరంపేట్ మండల పరిధిలోని కామారం తండా లోనీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాడు పోషణ్ పక్వాడ్ మరియు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా స్థానిక సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ పాల్గొన్నారు సర్పంచ్ మాట్లాడుతు కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం 15 రోజుల పోషకాహార అవగాహన ప్రచారం. మరియు అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులలో పోషకాహార లోపాన్ని తగ్గించడం పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్ పంచాయతీ సెక్రెటరీ స్వర్ణలత, ఉప సర్పంచ్ విజయ, వార్డు మెంబర్లు సుశీల, వినోద్, సుభాష్, సోనియా, శాంతి ఆశవర్కర్ శోభ, అంగన్వాడీ టీచర్లు బంగారం శాంతి, రమణి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సాగిన ఎస్సీ యాక్షన్ ప్లాన్ లోన్లకు ఇంటర్వ్యూలు


-మండల స్పెషల్ ఆఫీసర్ సోలోమన్ రాజు...



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 24( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎస్సీ యాక్షన్ ప్లాన్ -2025-26 ఆర్థిక సంవత్సరం నకు మండలమునకు మొత్తం 20 యూనిట్లు టార్గెట్ కేటాయించబడగా, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద ఓబీఎమ్మ్ లో మొత్తం 100 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్న వారి నుండి తేదీ;24.04.2026 శుక్రవారం రోజున ఇంటర్వ్యూలు నిర్వహించనైనది. ఇట్టి ఇంటర్వ్యూలకు మొత్తం 62 మంది అభ్యర్థులు హాజరయ్యారు.ఇట్టి ఇంటర్వ్యూలు మండల సెలెక్షన్ కమిటీ చైర్మన్ గా ఎంపిడిఓ కత్తి శ్రీధర్ గౌడ్, మెంబర్లుగా మండల ప్రత్యేక అధికారి వి.సొలోమన్ రాజు బ్యాంకు మేనేజర్లు , మండల వ్యవసాయ అధికారి,మండల పశువైద్యధికారులు, ఏపీఎం, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురం జీపీకి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

లయన్స్ క్లబ్ అఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ రాం నర్సయ్య సహకారంతో రూ.75,000 వేల విలువ గల ఉచిత ఫ్రీజర్ బాక్స్ ను మండలంలోని అమ్మాపురం గ్రామ పంచాయతీకి బహుకరించినట్లు స్థానిక సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో మరణించిన వారి పార్థివదేహాలను వేరే ప్రాంతాల నుంచి వచ్చే బంధువుల సందర్శనార్థం కోసం ఇంటి వద్దనే సురక్షితంగా ఉంచుకోవడానికి ఫ్రీజర్ బాక్స్ ఉపయోగపడుతుందన్నారు. పేదవారు ఎవరైనా మరణిస్తే.. ఫ్రీజర్ బాక్స్ తెచ్చుకోలేని పరిస్థితిలో ఉన్న తరుణంలో లయన్స్ క్లబ్ వారు ముందుకొచ్చి ఫ్రీజర్ బాక్స్ అందించడం అభినందనీయమన్నారు. కావున ఈ ఫ్రీజర్ బాక్స్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య మరియు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ముధోల్:24ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



వేసవి కాల దృశ్య కాలనీలో నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విట్టోలి సర్పంచ్ కాలేవార్ రుచిత -దిగంబర్ చెప్పారు. శుక్రవారం గ్రామపంచాయతీ నిధులతో ఎస్సీ కాలనీలో బోరు మోటర్ ను బిగించి వాటర్ ట్యాంకు ద్వారా నీటిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమస్యలు ఉన్న కాలనీలో తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాజ్, వార్డు సభ్యులు దత్తు, భీం రావు తోపాటు తదితరులున్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## అశోక్‌నగర్ కాలనీలో కులదూషణ ఘటన

**-ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలన్న డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ , ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక)



లక్ష్మీదేవపల్లి మండలం అశోక్‌నగర్ కాలనీలో గత నెలలో జరిగిన గొడవ తాజాగా కులదూషణ ఆరోపణలతో తీవ్రమైన వివాదంగా మారింది. ఈ ఘటనలో మిర్యాల వరలక్ష్మి, మిర్యాల రఘు, సమ్మక్క, మల్లయ్య కుటుంబాలకు చెందిన వ్యక్తులు పాల్గొన్నట్లు సమాచారం. బాధితుల వాంగ్మూలం ప్రకారం, వివాదం సమయంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు కులం పేరుతో దూషణలకు పాల్పడుతూ, అవమానకర పదజాలం ఉపయోగించినట్లు ఆరోపిస్తున్నారు. "మాదిగలు... నీవల్ల ఏమీ కాదు" అంటూ అవహేళన చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బోయిన వెంకటేశ్వర్లు సహా మరికొందరు వ్యక్తులు లక్ష్యంగా చేసుకుని దూషణలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన వల్ల తమ గౌరవం దెబ్బతిందని, తీవ్ర మానసిక వేదనకు గురయ్యామని బాధితులు వెల్లడించారు. తాము దినసరి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇలాంటి సంఘటనలు తమ సామాజిక స్థితిగతులను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాధితులు సంబంధిత వ్యక్తులపై ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం, 1989 ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికే వారు డీఎస్పీని కలిసి ఫిర్యాదు అందజేసి, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. పోలీసులు స్పందిస్తూ, ఫిర్యాదు అందినట్లయితే ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని స్థానికులు కూడా కోరుతున్నారు.ం

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-పానుగంటి పర్వతాలు .**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక.



తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట చేపట్టారు. సమ్మె చేస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం కనికరం లేకుండా అరెస్టులు లాఠీచార్జిలతో భయభ్రాంతులను చేయడం దుర్మార్గమని అరెస్టు చేసిన ఆర్టీసీ ఉద్యోగులను తక్షణమే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు హయత్ నగర్ డిపో పరిధిలో పనిచేసే ఏఐటియుసి అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు వెంకన్నను అక్రమంగా అరెస్టు చేయడం బాధాకరమని తక్షణమే విడుదల చేయాలని పర్వతాల డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఏఐటియుసి సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి ఆత్మహత్య ప్రయత్నాలు చేయకుండా ప్రభుత్వంపై తిరగబడి పోరాడాలని కార్మికులకు ఈ రాష్ట్రంలోని ప్రజాసంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ప్రజలు మద్దతు తెలుపుతారని ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా నిలబడి పోరాడాలని ఆత్మహత్యలకు పాల్పడకూడదని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కారు-బైక్ ఢీ.. ఉపాధి కూలీలకు తీవ్ర గాయాలు

హవేలీఘనపూర్ మండలం ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఏప్రిల్



మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని మద్దులవాయి గ్రామం సమీపంలో ఉపాధి హామీ పనులు ముగించుకుని కూలీలు బైక్‌పై తిరిగి ఇంటికి వస్తుండగా, ఒక మలుపు వద్ద ఎదురుగా వచ్చిన కారు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు ఉపాధి కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. దసమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది (జుమీ రామయ్య మరియు పైలట్ రఘు) ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి, తదుపరి మెరుగైన వైద్యం కోసం వారిని మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రహదారుల వద్ద, ముఖ్యంగా మలుపుల వద్ద వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

## SC, ST, BC, మైనారిటీ యువతకు సాంకేతిక మరియు వ్యవస్థాపక నైపుణ్యాలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలి

**-యువత తాము ఎంచుకున్న రంగాలలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఏప్రిల్

యువతకు మారుతున్న కాలానికి అనుగుణంగా తాము ఎంచుకున్న రంగాలలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు సాధ్యపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సంక్షేమ వారంలో భాగంగా శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాల్ నందు SC, ST, BC మరియు మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వివిధ కళాశాలల నుంచి ఇంటర్మీడియట్ ,డిగ్రీ పూర్తి చేసుకున్న యువతకు (Skill Development ) మరియు స్వయం ఉపాధి పథకాల అమలుపై ఎస్సీ సంక్షేమ అధికారి డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి




నీలిమ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు, తో కలిసి యువతకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ SC, ST, BC, మైనారిటీ యువతకు సాంకేతిక మరియు వ్యవస్థాపక నైపుణ్యాలలో (Technical & Entrepreneurial skills) ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చేసిందని మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచానికి దీటుగా నిలబడాలంటే కంప్యూటర్ కోర్సులలో



ప్రతిభావంతులై ఉండాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని యువత లబ్ధి పొందాలన్నారు. అంతకుముందు ఐటీసీ సంస్థ నుండి ప్లాంట్ మేనేజర్ ఆనంద్, టెక్నీషియన్ శివయ్య నైపుణ్యత శిక్షణ ద్వారా ఉద్యోగాలు పొందే విధానంపై సమగ్రంగా వివరించారు. ఐ.టీ.సీ సంస్థలో 50 ఉద్యోగాలు కలవని వివరించడం జరిగింది. సంబంధిత యువత నుండి ఉద్యోగ అర్హత పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, యువత పాల్గొన్నారు.

## జర్నలిజం విద్యార్థుల అంతర్మధనంలో దాగివున్న ఆవేదన

**-కేవలం సర్టిఫికేట్స్ ఇచ్చే కేంద్రాలుగా కొన్ని యూనివర్సిటీలు**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24:

తెలంగాణ.లో జర్నలిజం విద్య నేడు ఒక ఆత్మపరిశీలన దశలో నిలిచిపోయింది.జర్నలిజం నేర్చుకోవాలనే ఆశతో జర్నలిజం కోర్సు ల్లో చేరిన విద్యార్థి,ప్రతి తరగతి గదిలోకి అడుగు పెడుతున్నప్పుడు ఒక మౌనమైన సందేహంతో పోరాడుతున్నాడు.ఇక్కడి నుంచి బయటకు వెళ్లినప్పుడు తాను నిజం గా జర్నలిస్టుగా రూపు దిద్దుకుంటాడా? లేక కేవలం ఆ డిగ్రీతో మిగిలి పోతాడా?అనే ప్రశ్నకు సమాధానం కనిపించని పరిస్థితి.ఒకప్పుడు విశ్వ విద్యాలయాలు విజ్ఞానాని కి ఆలయాలుగా భావించ బడేవి.అక్కడ అక్షరాలకు అర్థం ఉండేది,ఆ అర్థానికి బాధ్యత ఉండేది.కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని జర్నలిజం కోర్సులను పరి శీలిస్తే,ఆ బాధ్యత క్రమం గా కరిగిపోతున్నట్లే అనిపిస్తోంది. కొన్ని యూనివర్సిటీల్లో ఇప్పటికీ పుస్తకాల పరిమి తిలోనే బోధన కొనసాగు తోంది.సిద్ధాంతాలు బలం గా చెబుతున్నా,జీవితాన్ని తాకే అనుభవం మాత్రం కనిపించదు.వార్తను గమనించే నైపుణ్యం,నిజాన్ని వెతికే ధైర్యం,ఇవి పాఠ్యాంశాల్లో కనిపించని అంశాలు గా మారిపోయాయి.జర్నలిజం అనేది కేవలం పుస్త కాలలో బంధించబడే విద్య కాదు,అది ప్రజల మధ్య పుట్టే జీవన అనుభవం.అయితే మనవిద్యా సంస్థలు ఇంకా పాత సిలబస్‌లకే పరిమితమైపో యాయి.న్యూస్‌రూమ్ శబ్దం వినిపించని తరగతి గదుల్లో, కెమెరా తాకని చేతుల్లో,కేవలం సిద్ధాంతా లతో జర్నలిజం ఎలా పుడుతుంది అన్నది పెద్ద ప్రశ్నగానే మిగిలింది.ఇదే సమయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు ప్రాక్టికల్ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తూ కొత్తదారి ని చూపుతున్నాయి. విద్యార్థులను ఫీల్డ్‌లోకి తీసుకెళ్తూ,కథ ఎలా పుడుతుందో చూపిస్తున్నాయి. అయితే అక్కడ మరో లోటు కనిపిస్తోంది.విలు వల లోటు. వేగం ఉంది, ఫలితం ఉంది,కానీ లోతైన విశ్లేషణ,నైతిక బాధ్యత కొరవడుతున్నాయి. ఫలి తంగా సిద్ధాంతం ఒకవైపు, అనుభవం మరోవైపు నిల బడి,ఈ రెండింటి మధ్య చిక్కుకుపోతున్నాడు జర్న లిజం విద్యార్థి.ఇంకా ఒక ప్రధాన సమస్య, కాలం మారిపోయినా పాఠ్యాంశా లు మారకపోవడం. నేటి జర్నలిజం మొబైల్ స్క్రీన్ లలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో,డేటా ఆధారిత కథనాల్లో విస్త రించింది. కానీ విద్యాసంస్థ ల సిలబస్ మాత్రం పాత పద్ధతులకే పరిమితమై ఉంది. ఈ వ్యత్యాసమే జర్నలిజం విద్యార్థులను వెనక్కి నెడుతోంది. ఉద్యోగ అవకాశాల విషయానికి వస్తే, పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది.జర్నలిజం పూర్తి చేసిన యువతకు స్పష్టమైన మార్గదర్శక త్వం కనిపించడం లేదు. మీడియారంగం వేగంగా మారుతున్నప్పటికీ,ఆ మార్పుకు తగిన విధంగా జర్నలిజం కోర్సులకు సంభందించిన విద్యా వ్యవస్థ మారడం లేదు. ఇది కేవలం విద్యా లోపం కాదు, సమాజానికి ఒక హెచ్చరిక. ఎందుకంటే నాణ్యమైన జర్నలిస్టులు లేకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం కాదు.జర్నలిజం యొక్క నైతిక విలువలు పుస్తకాల లో ఉన్నా,అవి విద్యార్థుల మనసుల్లోకి చేరడం లేదు. నిజం చెప్పే ధైర్యం,ఒత్తిడి ని తట్టుకునే స్థైర్యం,ప్రజల పక్షాన నిలబడే నిబద్ధత ఇవి కేవలం పాఠ్యాంశాల తో రావు.ఇవి గురువుల అనుభవం,మార్గదర్శకత్వం,ఫీల్డ్‌లోని అనుభవా లతో మాత్రమే వస్తాయి. అదే లోటు ఇప్పుడు జర్నలిజం



విద్యార్థులలో స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల పరిస్థితి మరింత ఆందోళనకరం. వారికి అవకాశాలు చాలా పరిమితం. ఉన్న అవకాశా లపై అవగాహన కూడా తక్కువ. ఫలితంగా మీడియా రంగంలో గ్రామీణ స్వరం ఇంకా పూర్తిగా వినిపించడం లేదు.మొత్తం చిత్రాన్ని చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిజం విద్య ఒక మార్గమధ్యలో నిలిచి పోయినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ముందుకు సాగాలంటే మార్పు తప్పనిసరి. సిలబస్ కాలానికి అనుగుణంగా మారాలి. శిక్షణ పద్ధతులు ప్రాక్టికల్ దిశగా మారాలి.ప్రతి ఒక్క విద్యార్థి ఫీల్డ్ అనుభవాన్ని పొందాలి.గురువుల బోధనలో కొత్త దృక్పథం రావా లి.చివరగా ఒక నిజం, ఏమంటే కలం పట్టడం నేర్పించడం సులభం.కానీ ఆ కలానికి బాధ్యత నేర్పిం చడం... అదే అసలైన జర్నలిజం విద్య.

## 2026 మే 11,12, 13 న ఇల్లందు పట్టణంలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహా సభలను విజయవంతం చేయండి

**-రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలి**

**-అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము**

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 24

2026 మే 11,12,13 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని మే 11వ తేదీన ఇల్లెందు పట్టణంలో జరుగు భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని లింగాలపల్లి, జమేదారు బంజరు,గురవాయిగూడెం, పార్కలగండి,చిల్లగుంపు, కొత్తూరు, గొర్రెగుట్ట, జగ్గారం, పాకలగూడెం,గండుగలపల్లి గ్రామాల లో జరిగిన సదస్సు లో అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి కృషి చేస్తున్న, అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలు మే 11,12 ,13న ఇల్లందు పట్టణంలో జరుగుతున్నందున ఆ మహాసభలను విజయవంతం చేయాల్సిన అవసరం రైతంగం పై ఉందని, ఈ మహాసభలకు రైతులు వ్యాపారస్తులు అందరూ హార్దిక, ఆర్థికం సహకారాన్ని అందించాలని కోరారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతంగానికి మద్దతుగా అఖిల భారత



సంఘం పోరాడుతున్నదని వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్ప చెప్పాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలని ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షించటం కోసం ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో సంయుక్త కిసాన్ మోర్చా లో భాగస్వామిగా ఉంటూనే ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ముందుండి రైతంగాన్ని సమీకరించి పోరాడి విజయం సాధించిందని,కానీ ప్రభుత్వం తాతకాలికం గా వెనుక్కు తగ్గిన రైతంగానికి ప్రమాదం పొంచే ఉన్నదని నల్ల చట్టాలు రద్దు చేస్తున్నామని పేరుతో నూతన మార్కెట్ పాలసీ పేరుతో దేశంలో రైతంగాని కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు ప్రధానంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం మద్దతు ధర, పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా కొన్నిచోట్ల రైతుల భూముల్లోకి ఫారెస్ట్ అధికారులు వెళ్తున్నారని దీని వెంటనే నిలుపుదల చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇల్లందులో జరుగుతున్న రైతు మహాసభలకు ఈ గ్రామాల నుండి రైతులు,ప్రజలు, వ్యవసాయ కార్మికులు, భారీగా తరలిరావాలని రైతాంగని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు, వాడే గిరిబాబు, చాప ముత్యాలరావు, కాకా వెంకటేష్, తెల్లం నాగేష్, తెల్లం నాగరాజు, బొగ్గం రాము, కుంజ లక్ష్మణుడు, తామ రాముడు కుంజ పాపారావు కుంజ కాంతారావు ఊరికే మహేష్ కొరస శ్రీను కేసరి వెంకటేష్ సోయం శ్రీను, రవి కాక మహాలక్ష్మి, పొట్ట ముత్తమ్మ, విజయ, కొండ్రు లక్ష్మి సున్నం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ మృతదేహానికి అశ్రునివాళులు

**-కొత్తగూడెం బస్టాండ్ వద్ద ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృతి**

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్24(తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

కొత్తగూడెం బస్టాండ్ వద్ద ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, మరణించిన కార్మికుడు శంకర్ గౌడ్ మృతదేహానికి సహచరులు, నాయకులు అశ్రునివాళులు అర్పించారు. కార్మికుల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటానికి సిపిఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, మహిళా సంఘాలు ఘనమైన మద్దతు ప్రకటించాయి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్వయంగా సమ్మె ప్రాంగణానికి చేరుకుని కార్మికులకు ధైర్యం చెప్పి, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం




జరుగుతున్న పోరాటం న్యాయసమ్మతమని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కూడా సమ్మెలో పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, గ్రామ సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో




పాల్గొని కార్మికులకు అండగా నిలిచారు. సమ్మె విజయవంతం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఎంతటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కరిష రత్నకుమారి, మేదిని లక్ష్మి, షాహిన్, కైసర్, షమీమ్, వీణ, లత, శారద, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఏఈ ఉద్యోగాలు ఇప్పిస్తానని భారీ మోసం

**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక):-**


నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని యువకుడు భారీ మోసానికి పాల్పడ్డాడు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన రామ్ నగర్ బంధం నివాసి మేడసన మెట్ల రవి యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ లో ఈ పోస్టులు ఇప్పిస్తానని మోసానికి పాల్పడ్డారని బాధిత మహిళా చక్రహరి ఒకలాదేవి పేర్కొన్నారు. ఆమె విలేకరుల సమావేశంలో ఫ్లకార్డులతో నిరసన తెలుపుతూ మాట్లాడారు. అతను ఒక పేపర్ టౌన్ రిపోర్టరుగా పనిచేస్తున్న అని తన పేపర్ కి వైటిపిఎల్ లో నాలుగు ఏఈ పోస్టు ఇస్తారని అమాయకులు నమ్మించి ఒకరి నుండి సుమారు 5 లక్షల రూపాయలు వసూలు చేశారని చెప్పింది తనతో పాటు పద్మప్రియ ఆటో ఫైనాన్స్ దాంట్లో రికవరీ ఏజెంట్ గా ఉన్నటువంటి మీడసనమెట్ల రవి నీ కొడుకుది బీటెక్ పూర్తయింది కదా వైటిపిఎల్ లో మీ కొడుకు ఏఈ పోస్టులు ఇప్పిస్తానంటూ నమ్మించి నాలుగు లక్షల 75వేల రూపాయలు నగదు రూపంలో తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. పలుమార్లు జాబు విషయంలో ఫోన్లు తెలిపిన సంభాషణను విలేకరుల సమావేశంలో వినిపించడం జరిగింది. అతి త్వరలోనే జీవో కాపీలు రిజిస్టర్ పోస్టులు వస్తాయని తొందరపడితే వచ్చే పోస్టులు రావని కాలయాపన చేస్తూ వచ్చారు. మోసపోయానని గ్రహించిన బాధిత మహిళ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. తన లాగా ఎవరు మోసపోకుండా ఉండాలని ఉద్దేశంతోనే అతని పూర్తి వివరాలు మీడియా వారికి తెలియజేశారని చెప్పారు.



పోలీస్ శాఖ వారు విచారణ జరిపి ఎవరెవరి దగ్గర ఎన్ని లక్షలు వసూలు చేశాడు ఈ పోస్టులు ఇప్పించేది ఎవరు వారికి ఎంతెంత ముట్టాయి ముట్ట చెప్పారని దీని వెనుక ఉన్న బడా బాబులు ఎవరు? ఎన్నాళ్లుగా ఈ దండ కొనసాగిస్తున్నారు. ఇలాంటి విషయాలను లోతుగా విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలని కోరారు.

# ఆర్టీసీ కార్మికులను విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుంది





**-ఆర్టీసీ కార్మికులకు అండగా సిపిఎం ఉంటుంది.**
**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24**

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మె విరమించకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయకపోగా కార్మిక సంఘాలకు గుర్తింపు సంఘం ఎన్నికలను రద్దు చేసిందని కార్మికుల ఆగ్రహానికి టిఆర్ఎస్ ప్రభుత్వం బలైందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధానాలు అవలంబిస్తూ కార్మికులను విస్మరిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు సురక్షితంగా ప్రయాణం చేస్తున్నారంటే దానికి ఆర్టీసీ కార్మికులు కారణం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసీలో కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకొని వారికి సరైన వేతనాలు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఆర్టీసీ కార్మికుల సమస్యలను న్యాయమైన సమస్య గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న సమ్మె కారణంగా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రభుత్వం స్పందించి సమ్మెను విరమించకపోతే అవి ప్రభుత్వ హత్యలు అవుతాయని ఆయన విమర్శించారు. ఆర్టీసీలో ప్రవేశపెడుతున్న విద్యుత్ బస్సులను ఆర్టీసీకి అప్పజెప్పాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ రంగ సంస్థను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం అది కార్మికుల జీతభత్యాలు వారి సమస్యలు పరిష్కారం కోసం కాదని పబ్లిక్ సంస్థను కాపాడే ఒక దేశభక్తియుతమైన పోరాటం నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం సామరస్యంగా కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో జరిగే ఉద్ధృతమైన పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి అని ఆయన హెచ్చరించారు. కార్మికులు చేస్తున్న న్యాయపోరాటానికి సిపిఎం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏసే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ భూక్యా రమేష్ నాయకులు జునుమాల నగేష్ బాలకృష్ణ రవి తదితరులు పాల్గొన్నారు.


# హెచ్.పీ గ్యాస్ గృహ తనిఖీల పేరిట రసీదులు  చిల్లర పేరిట వినియోగదారునికి టోకరా

**-సేల్స్ ఆఫీసర్ ఫిర్యాదు చేసిన వినియోగదారుడు..**

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ సాయి తిరుమల ఎంటర్ప్రైజెస్ హెచ్.పీ గ్యాస్ ఆధ్వర్యంలో వీణవంక గ్రామ పరిధిలో హెచ్.పీ గ్యాస్ తనిఖీ పేరుతో ఐదు సంవత్సరాల గాను వినియోగదారుల దగ్గర నుండి రూ 236 లకు గాను, చిల్లర సాకుతో రూ 240 తీసుకుని వెళ్ళగా, సదరు వినియోగదారుడు హెచ్.పీ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ అమర్తదాస్ కు ఫోన్లో వివరాలు తెలుపుతూ, సంబంధిత గ్యాస్ ఏజెన్సీ పై ఫిర్యాదు చేశాడు. సేల్స్ ఆఫీసర్ స్పందిస్తూ సంబంధిత గ్యాస్ ఏజెన్సీ మీకు రావలసిన అమౌంట్ పంపిస్తుందని తెలిపారు . సేల్స్ ఆఫీసర్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులకు సమాచారం అందించగా వినియోగదారునికి, గ్యాస్ ఏజెన్సీ నుండి ఫోన్లు రావడం మొదలయ్యాయి. వినియోగదారుడు మాట్లాడుతూ.. ఈనాటి ఆన్లైన్ యుగంలో చిల్లర సాకుతో టోకరా చేయడం చాలా హాస్యాదిపాతంగా ఉందని, వినియోగదారుల పట్ల వారి సేవలు పేదల పట్ల దయనీయంగా ఉన్నాయని, ధనికుల పట్ల దర్జాగా ఉన్నాయని, తనిఖీల పేరుతో డబ్బు స్వాహా చేస్తున్నారని, కనీసం వినియోగదారులకు గ్యాస్ వినియోగం పట్ల అవగాహన కలిగించకపోవడం, ఇంటిలోని గ్యాస్ సిలిండర్ ను చూడడం లేదని, గ్యాస్ స్టవ్ లోని బర్నర్లను, రెగ్యులేటర్ను, గ్యాస్ పైప్ ను ఏమాత్రం గమనించకుండా, తనిఖీల పేరుతో ఏజెన్సీలు సొమ్ము చేసుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా




జిల్లా,మండల అధికారులు వెంటనే మేల్కొని, వీణవంక హెచ్‌పీ గ్యాస్ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, వినియోగదారులకు సహకరించగలరని మండల ప్రజలు కోరుతున్నారు.

## మాజీ కౌన్సిలర్ రామ్ రెడ్డి నాలుగో వర్ధంతి

**-నాలుగో వర్గం సభలో డబ్బికారి మల్లేష్.**



**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో కౌన్సిలర్ గా ఎన్నికై ప్రజల కొరకు పనిచేసి వారి అవసరాలను తీర్చిన ప్రజల మనిషి రామ్ రెడ్డి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ తెలిపారు. శుక్రవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో రాంరెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ రామ్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వార్డు సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండే వారిని ఎవరికి ఏ విధమైన ఇబ్బంది కలిగిన వాటిని పరిష్కరించే మనస్తత్వం కలిగే వారిని తెలిపారు. అదే విధంగా పట్టణంలో సిపిఎం పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, రామ్మూర్తి కోటిరెడ్డి, మల్లయ్య, కొండేటి వెంకట్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాస్ చారి, దిదకుంట్ల వెంకటరెడ్డి, జ్యోతి, లు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం



**ముధోల్: 24ఏప్రిల్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థ 1992 ఏప్రిల్ 24న ఆవిర్భావం జరిగిందన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు ,గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి ప్రణాళిక పనుల పైన చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు మంచినీరు, వీధి దీపాలు, శానిటేషన్ సమస్యలు లేకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రావుల లావణ్య శ్రీనివాస్,రుచిత దిగంబర్, ఉప సర్పంచ్ లు శివరాజ్, సురుగుల సావిత్ర కోటయ్య పంచాయతీ కార్యదర్శులు అనూష, గంగాధర్ వార్డు సభ్యులు వీడిసి సభ్యులు గ్రామస్తులు అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులుగా అరిగే రమేష్ ఎన్నిక

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24**





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఉమ్మడి జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులుగా అరిగే రమేష్ ను శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకన్నారు టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు అబ్దుల్ రహీం టీజేయు అధ్యక్షులు జీన్స్ రమేష్ ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులు అరిగే రమేష్ గౌరవ అధ్యక్షులు అబ్దుల్ రహీం , సలహాదారుడు గాదంశెట్టి రవీందర్, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బరిగేల జీన్స్ రమేష్ నరేష్ చారి, గుడికాడి శ్రీకాంత్ కార్యదర్శి సిరిపురం అంజయ్య కోశాధికారి అర్జున్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బోయ లక్ష్మణ్, కూడెల్లి భారత్, బ్రహ్మాచారి, కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి ఆంజనేయులు, వీరబత్తిని మల్లేశం,.మహమ్మద్ షబ్బీర్, గణేష్ పరుచూరి మహేష్ ఓన్నాల మహేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన నా ప్రెస్ మిత్రులకు ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామని జర్నలిస్టుల సమస్యలపై కూడా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు అధ్యక్షులు అబ్దుల్ రహీం, టీజేయూ అధ్యక్షులు జీన్స్ రమేష్ లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక


# మూడో రోజుకు చేరిన ఆర్టీసీ కార్మికుల సమ్మె వివిధ పార్టీ నాయకులు మద్దతు



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఆర్టీసీ కార్మికుల సమ్మె శుక్రవారం మూడో రోజు నిర్వహించారు. డిపో ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. వారికీ సంఘీభావం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్, సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర నాయకులు టిఆర్ఎస్ నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, గయాస్, చిట్టిబాబు, ఈశ్వర చారి, సిబిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య, రామలింగం, సాలే జగన్, ఎం సి పి యు జిల్లా నాయకులు పోతుగంటి కాశి, పసుపుల కిరణ్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నూతన జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన కలెక్టర్



కామారెడ్డి ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో శుక్రవారం కలెక్టరేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమావేశమయ్యా రు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరం లో నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జి ఓ ననుసరించి నియమ నిబంధనలు తప్పకుండ పాటించాలని అన్నారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. మీడియా రంగంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రిడిటేషన్ ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, డి పి ఆర్ ఓ తిరుమల, కమిటీ సభ్యులుగా వి. రజనీకాంత్, మంత్రి ఆంజనేయులు, వుక్కల్కర్ రాజేందర్‌నాథ్, వేణుగోపాల చారి, సయ్యద్ కౌసర్ అలీ, వి. శశిధర్, షేక్ మొయినుద్దీన్, బొక్కల వేణు, గంట చంద్ర శేఖర్, మహమ్మద్ ఆబిద్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ రత్న అవార్డును అందుకున్న డాక్టర్ బాలు

-హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అవార్డు ప్రధానం



కామారెడ్డి ,ఏప్రిల్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభా రత్న టాలెంట్ అవార్డు 2026 ను ఈ రోజు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ,నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్త లు సంయుక్తంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే నని అన్నారు. తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మరిన్ని రక్త దాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు









-ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించి ఆర్థిక స్వావలంబన సాధించాలి.

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన "నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్" ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు . కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు. వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు. శిక్షణ పొందిన యువత చిన్న స్థాయిలో యూనిట్లు ప్రారంభించి క్రమంగా వ్యాపారాలను విస్తరించుకోవచ్చని, దీనివల్ల ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని .ప్రపంచ స్థాయిలో జపాన్, రష్యా వంటి దేశాలు వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తున్నాయని, అదే విధంగా మన దేశంలో కూడా నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్‌ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో బిజెపిపార్టీ ని బలోపేతం చేయాలి

-ఎంపీటీసీ ,జెడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

-కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి ,ఏప్రిల్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణం లోని రాజరెడ్డి గార్డెన్స్ లో కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామ, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం




చేయాలని పార్టీ బలోపేతం అయినప్పుడే అన్ని ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనీ, ఈ ఎన్నికల్లో అందరు పోటీ చేసి గెలిచి కార్యకర్తలు నాయకులుగా అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో అవినీతి లేని



కామారెడ్డి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నాని అందు కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేయటానికి అయినా తాను సిద్ధమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమం చేయటానికి కూడా అందరు సిద్ధంగా ఉండాలని అన్నారు.

# ఎలుగుబంటి దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

కామారెడ్డి, ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కట్టెలు కొట్టడానికి అడవికి వెళ్లిన వ్యక్తిపై ఎలుగుబంటి దాడి చేసింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట స్కూల్ తండాలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. రెడ్డిపేట స్కూల్ తండాలో తండా వాసుల కథనం ప్రకారంతండాకు చెందిన సలావత్ మత్తు ప్రతిరోజూ మాదిరిగానే కట్టెలు కొట్టడానికి అడవికి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న ఎలుగుబంటి మత్తుపై దాడి చేసింది. తలను పట్టుకోవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతని భార్య, అడవిలో బీడీ ఆకు కోసం వెళ్లిన మహిళలు గట్టిగా అరవడంతో ఎలుగుబంటి అక్కడినుంచి పారిపోయింది. తీవ్రంగా గాయపడిన మత్తును కామారెడ్డి జీజీహెచ్ కు తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ జీజీహెచ్కు తరలించారు. అయితే మత్తుపై దాడి చేసింది పులి అంటూ ప్రచారం జరిగింది. దాంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇటీవల మాచారెడ్డి మందళంలో పెద్దపులి సంచరిస్తున్నట్టుగా ప్రచారం సాగుతుండడంతో పులి దాడి ఘటన నిజమేనని నమ్మారు. ఓసారి పెద్దపులి, మరోసారి చిరుత పులి అంటూ ప్రచారం సాగించారు. చివరికి తండా వాసులు దాడి చేసింది పులి కాదని,



ఎలుగుబంటి అని చెప్పడంతో పులి దాడి ప్రచారానికి తెరపడింది.

# విశ్వకర్మలను గుర్తించిన ప్రణవ్ బాబు కి కృతజ్ఞతలు తెలిపిన విశ్వకర్మ యువజన అధ్యక్షులు ఉదారపు నరసింహ చారి

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం, కిష్టంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నిరంతరం ప్రజల సేవలో, పార్టీ బలోపేతంలో అంకితభావంతో కష్టపడుతూ పనిచేస్తున్న వావినీల సత్యనారాయణ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన. ఈ గొప్ప నిర్ణయానికి హృదయపూర్వక కృతజ్ఞతలుతెలియజేస్తున్నామని,అఖిలభారత విశ్వకర్మ పరిషత్ యువజన అధ్యక్షులు ఉదారపు నరసింహ చారి మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన మరియు చురుకుగా, తెలంగాణ కోసం పోరాడిన విశ్వబ్రాహ్మణులకు ఇప్పటివరకు ప్రభుత్వాలు తగిన గుర్తింపు, గౌరవం కల్పించలేదని, ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణుల మహత్తర త్యాగాలును గుర్తించి, సమూచిత, యోగ్య స్థానాలు కల్పించి, ఆత్మగౌరవానికి తగిన పదవులు ఇచ్చి, ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాలను ఆదుకోవాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలంగాణ అఖిల భారత విశ్వకర్ పరిషత్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని, విశ్వకర్మను గుర్తించిన ప్రణవ్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.



# ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి బాధాకరం

-మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి..

-ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది.

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక):

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ దుర్ఘటన వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయమైన హక్కుల కోసం వారు చేస్తున్న పోరాటం సమంజసమని, అయితే ఆ పోరాటంలో ప్రాణాలను కోల్పోవడం సరైంది కాదని స్పష్టం చేశారు. "పోరాటం చేయాలి... గెలవాలి... కానీ బతికి ఉండాలి. ఒక వ్యక్తి తీసుకునే తప్పుడు నిర్ణయం మొత్తం కుటుంబాన్ని చీకటిలోకి నెడుతుంది. మీరే మీ కుటుంబానికి ధైర్యం, మీరే వారి బలం" అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులారా ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఆత్మహత్యల వంటి అతి నిర్ణయాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. సమస్యలు ఎంత పెద్దవైనా, వాటికి పరిష్కారం ప్రాణాలు తీసుకోవడం కాదని, ధైర్యంగా నిలబడి పోరాడితేనే న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు. అవి కుటుంబానికి మరింత బాధను మిగుల్చే నిర్ణయాలు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. కలిసి పోరాడుదాం. న్యాయ మైనహక్కులను సాధ్యమవుతుందని కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని పునరుద్ఘాటించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.



# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

-కూరగాయల పెంపకం, వాణిజ్య పంటల సాగుకు రైతులు మొగ్గ చర్లీపాలి

-ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తెలంగాణ పత్రిక సూర్యాపేట ఏప్రిల్ 24

రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బంకెట్ హాల్ లో ఉద్యానవన ,పట్టు పరిశ్రమ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం జరిగిన ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పండించడానికి ఒక కిలో ధాన్యానికి 2000 నుంచి 3000 లీటర్ల నీళ్లు అవసరమని అంతేకాకుండా ప్రతిసారి వరి పండించడం వలన భూసారం కోల్పోతుందని ఎరువులు ఎక్కువగా చేయవలసి వస్తుందని దిగబడి తగ్గిపోతుందని ఆయన అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలు ఆయిల్ ఫామ్ సాగులవల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని కూరగాయల సాగు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. మనకు అవసరమైన కూరగాయలను ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. రైతులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులతో ఆయిల్ ఫామ్ కూరగాయల సాగు, వాణిజ్య పంటల వైపు మొగ్గ చూపాలని ఆయన అన్నారు. తన చిన్నతనంలో తాను తుంగతుర్తిలో ప్రతి సంవత్సరం కూడా వేసవి సెలవుల్లో తుంగతుర్తి వెళ్లేవాడినని, అక్కడ కరువు ప్రాంతం కాబట్టి ఎక్కువగా నీటి అవసరం లేని పంటలు పండించే వాళ్ళని ఆయన అన్నారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు తగిన రీతిలో అవగాహన కల్పించాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, అంతేకాకుండా గిట్టుబాటు ధరలు కూడా వచ్చే విధంగా చేయాలని చెప్పారు. తాను తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి వ్యవసాయ పరిశోధనలు చేయడానికి ఇజ్రాయిల్ దేశం వెళ్ళామని, అక్కడ ఎడారి ప్రాంతంలో కూడా వారు తక్కువ నీటితో పంటలు పండించడం చేస్తున్నారని మనం కూడా అటువంటి ఆధునిక పద్ధతులతో సాగు చేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. రైతులు పాడి పరిశ్రమ పై దృష్టి సారించాలని, 2012 నుండి తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు, తన తల్లి పేరుమీద హయత్ నగర్ లో డైరీ నడిపిస్తున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతులకు సబ్సిడీతో యంత్రాలు అందిస్తుందని కాబట్టి రైతులు డ్రిప్ ఇరిగేషన్ వైపు మొగ్గ చూపాలని చెప్పారు. కూరగాయలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతులను ఆయన అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా,రుణమాఫీ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ చైర్మన్ కాసం లింగారెడ్డి , వైస్ చైర్మన్ పంతంగి మల్సూరు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, తూముల సురేష్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, ఆయిల్ ఫిడ్ ఇన్చార్జి అలీం, కె వి కే సీనియర్ సైంటిస్ట్ నరేష్ , ఇఫ్కో మేనేజర్ వెంకటేష్, జెకె పేపర్స్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# ప్రగతి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

-అంబరాన్నంటిన సాంస్కృతిక కార్యక్రమాలు

రాయికల్ మండల ఏప్రిల్ 24(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. ఈ వేడుకలో భాగంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి,వారికి మెమెంటోలు అందజేసింది. ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ వారి కృషిని కొనియాడింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇక యూకేజీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.







## ఇందిరమ్మ పథకం దంపతులకు నూతన వస్త్రాలు అందజేత



కామారెడ్డి ,ఏప్రిల్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంసంగమేశ్వర గ్రామంలో బట్ట చంద్రం స్వరూప ఇందిరమ్మ పథకంలోనూతనంగా నిర్మించి న బట్టు చంద్రం స్వరూప దంపతులు శుక్రవారం గృహప్రవేశం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గ్రామ కమిటీ సభ్యులు వారి ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలు అందజేసి దంపతులను ఆశీర్వదించారు. ఇట్టి గృహప్రవేశానికి సంగమేశ్వర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని ఆహ్వానించడం జరిగింది ఇట్టి గృహప్రవేశానికి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు బహుకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పల్లె రామస్వామి గౌడ్, దోమకొండ మండల మాజీ వైస్ ఎంపీపీ పుట్ట బాపురెడ్డి, సంగమేశ్వర్ గ్రామ అధ్యక్షులు నాయిని ప్రభాకర్ రెడ్డి, పుట్ట చంద్ర రెడ్డి చకలి రాము బట్ట మనోహర్ సదుగు సిద్ధ రాములు, శీలం అశోక్, పోచవ్వ, బట్ట స్వామి, కొమ్ము దశరథ , బట్ట చంద్రబాబు, బట్ట చిన్న స్వామి, ముత్యా తదితరులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బట్ట చంద్రం స్వరూప తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డి కవికీ ప్రశంశలు

కామారెడ్డి , ఏప్రిల్ 24,(తే లంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో నీ లింగాపూర్ గ్రామానికి చెందిన ఉమాశేశారావు కు జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ విశ్వ సాహితీ కళా వేధిక వారు అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కవిత పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు చైర్మెన్ కొల్లు. రమావతి ఇతర. ప్రతినిధులు అభినందిస్తూ ప్రశంసా పత్రం అందించారు.



## మలేరియా వ్యాధి అవగా హన అవసరం

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,ఏప్రిల్ 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





నేడు ప్రపంచ మలేరియా దినోత్సవం ఇదిఒకప్రణాం తకవ్యాధి. ఇదిముఖ్యంగా ఎలా దోమ కాటువల్లవ్యా పిస్తుంది. ఈ దోమలు మలేరియా పరంగా జీవి ప్లాస్మోడియం మన శరీ రంలోకి ప్రవేశపెడతాయి ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రదేశా ల్లో దోమలు ఎక్కువ పెరు గుతాయి. కాబట్టి ఈ వ్యా ధి వేగంగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు గమ నించినట్లయితేవ్యాధి లక్షణాలు గమనించినట్లయితే అధికజరం, వణుకు చదివేయడం తలనొప్పి వాంతులు అలసట బల హీనత ఉంటాయి. ఈ ల క్షణాలు కనిపించడం వెంట నే వైద్యుని సంప్రదించడం చాలాఅవసరం. మలేరియా నివారించడానికితీసు కోవాల్సిన జాగ్రత్తలు ఇంటి చుట్టూ నీరు నిలవకుండా చూసుకోవాలి దోమల వలలు ఉపయోగించుకోవాలి. మలేరియాను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మందులతో పూర్తిగానేను అవుతుంది వైద్యుడుసల హా లేకుండా స్వయంగా మందులు వాడకూడదు మలేరియా ఒక ప్రమాద కరమైన వ్యాధి అయిన ప్పటికీ సరైన అవగాహన మరియు జాగ్రత్తలతో దీ న్ని పూర్తిగా నియంత్రించ వచ్చు అందరు కలిసి పరిసరాలను పరిశుభ్రం గా ఉంచి దోమల పెరుగు దలను తగ్గిస్తే ఆరోగ్య కర మైన సమాజాన్ని నిర్మించ వచ్చు నివారణ ఉత్తమ చికిత్స మలేరియా విష యంలో ఇది మరింత ముఖ్యమైనది.

### జిల్లా అధికారులతో సమావేశం అయినా కలెక్టర్ జాయింట్ కలెక్టర్

కామారెడ్డి , ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఉమ్మడినిజామాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, గృహనిర్మాణ పురోగతి ,రెవెన్యూ సమస్యలపై రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల సమస్యల పై సమీక్షా సమావేశం 27.04.2026 ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని టీజీఎస్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టర్ శుక్రవారం సంబంధిత అధికారులతో మినీ సమావేశం మందిరం లో సమీక్షా సమావేశం నిర్వహించి, ఇందిరమ్మ ఇళ్ళు, భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పురోగతిపై ఆరా తీసి నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, రెవెన్యూ, హోసింగ్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గోదాం లో 100 క్వింటాళ్ల బియ్యం మాయం ఇద్దరిపై కేసు నమోదు

-దోషులపై కఠిన చర్యలు తీసుకుంటాం
-సివిల్ సప్లయ్ జిల్లా అధికారి సంధ్య రాణి

నర్సంపేట/దుగ్గొండి/ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చలపర్తి గోదాం లో హెడ్ ఆఫీస్ టాస్క్ ఫోర్స్ టీమ్, సివిల్ సప్లయ్ జిల్లా అధికారి, టెక్నికల్ స్టాఫ్ వారు ఎస్ డబ్ల్యూ సి చలపర్తి గోదాంను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో గోదాంలో నిల్వ ఉన్న బియ్యం బస్తాలను స్టాక్ రిజిస్టర్ ప్రకారం పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీలో మొత్తం 100 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించబడింది. తక్కువగా ఉన్న బియ్యం విలువ సుమారుగా రూ. 4,00,000/- వరకు ఉంటుందని అంచనా వేయబడింది. దీనిపై ఎస్ డబ్ల్యూ సి చలపర్తి గోదాం మేనేజర్ స్వప్న జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంతు వివరణ కోరగా, వారు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. ఈ ఘటనకు సంబంధించి దుగ్గొండి పోలీస్ స్టేషన్లో ఎస్ డబ్ల్యూ సి చలపర్తి మేనేజర్ స్వప్న జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పై ఫిర్యాదు నమోదు చేయబడింది. దుగ్గొండి పోలీస్ వారు ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయ్ జిల్లా అధికారి సంధ్యారాణి తెలిపారు.

## ఇండ్ల గణన రెండో విడత శిక్షణ కార్యక్రమం

-హాజరైన తహసిల్దార్ మారుతి రెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెన్సస్ -2027 లో భాగంగా 19-04-2026 నుండి 21-04-2026 వరకు 24-04-2026 నుండి 26-04-2026 వరకు గంభీరావుపేట మండలంలో రెండు విడతలలో ఇండ్ల గణన కార్యక్రమంలో భాగం గా ఎన్యూమరేటర్స్ సూపర్వైజర్ కు రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం కేజీ టు పీజీ విద్యా సంస్థలో గల ఉన్నత పాఠశాల (బాలుర)లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ఛార్జ్ ఆఫీసర్ తహశీల్దార్ మారుతి రెడ్డి ఆడెపు వేణు ఫీల్డ్ ట్రైనర్ ఆర్ ఐ ప్రశాంత్ ఏ ఎస్ ఓ వంశీ పాల్గొని వారి యొక్క సలహాలు సూచనలు ఇచ్చారు.

## ప్రమాధ భీమా చెక్కు అందచేత



మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక):-

ప్రమాద భీమా కుటుంబ సభ్యుల జీవితానికి భరోసాగా నిలుస్తుందని ప్రతి ఖాతాదారుడు ఇన్సూరెన్స్ పాలసి చేసు కోవాలని కుటుంబ సభ్యులలో ఏదేని అనుకోని ప్రమాదం సంబవించినపుడు ఇన్సూరెన్స్ ఆ కుటుంబానికి భరోసాగా నిలుస్తుందని, ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ విజయ్ భాస్కర్ అన్నారు. ఇటీవల మండలంలోని ఆగమోత్కూర్ గ్రామానికి చెందిన ముక్కామాల సైదులు ప్రమాదవాశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందగా ఏస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్, ప్రమాద భీమా కింద 20లక్షల రూపాయల చెక్కును శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆగమోత్కూర్ బ్రాంచ్ ఆవరణలో ఏస్బిఐ రీజినల్ మేనేజర్ విజయ్ భాస్కర్ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులైన నామిని, ముక్కామాల లింగయ్యకు అందచేసినట్లు తెలంగాణ గ్రామీన బ్యాంక్ ఆగమోత్కూర్ బ్రాంచ్ మేనేజర్ షేక్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏస్బిఐ బిడిఎం సురేష్, తెలంగాణ గ్రామీన బ్యాంక్ సిబ్బంది, ఖాతా దారులు, గ్రామస్థులు తదితరులున్నారు.

### ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కు మద్దతుగా పెద్ది అరెస్టు చేసి ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

-ఆర్టీసీ డ్రైవర్ మృతితో నిరసన వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పెది
-అరెస్టు చేసి ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన పోలీసులు

నర్సంపేట ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక




నర్సంపేట నుండి ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్ లో పెద్ది నిర్బంధం ఆర్టీసీ డ్రైవర్ మృతితో నిరసన వ్యక్తం చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని అరెస్ట్ చేసి ఏసిపి రవీందర్ రెడ్డి తన వాహనంలో నర్సంపేట, నెక్కొండ, తొర్రురు, ఖమ్మం మీదుగా కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారని. మండిపడ్డ టిఆర్ఎస్ సెనులు ..పెద్ది వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు ఉన్నారు...

# చేతివృత్తులతో, శ్రమశక్తి తో యువత ముందుకు సాగాలి

## మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు

రాయికల్ మండల ఏప్రిల్ 24(తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్,హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్,టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా, 1500 మంది ఈ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందారని ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్ తెలిపారు. యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి దగ్గర వైద్య సేవలు అందించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనమని,ఉన్న భూములమ్మి చదివి ఉద్యోగం లేక ఊర్లల్లో తిరిగే పరిస్థితులు ఉన్నాయని, ఈరోజుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని,దేశంలో అత్యధికంగా పంజాబ్ లో డ్రగ్స్ కి యువత అలవాటు పడ్డారని, పాకిస్తాన్ డ్రోన్ ల ద్వారా మన దేశానికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తుందని,దేశ యువతను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని, అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడానికి రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా వ్యవస్థను (ఈగల్)ను ఏర్పాటు చేశారని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, వసుదైక కుటుంబాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జగన్నాథ్ పూర్-బోర్నపల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణ నిధుల కేటాయింపులో తన వంతుగా కృషి చేయాలని విద్యాసాగర్ రావు ను ఎమ్మెల్యే కోరారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు గతంలో నీటి కొరతను తీర్చేందుకు శిక్షణా కేంద్రం వద్ద బోర్ ను ఏర్పాటు చేశామని, హాస్టల్ వసతికి తనవంతుగా 30 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధుల నుండి ప్రహరీ కూడా నిర్మాణానికి 35 లక్షల నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందని,ఇట్టి పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ త్వరితగతిన ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. భారతదేశంలో యువత ఒక టెక్నీషియన్ గా జీవితాన్ని ప్రారంభించి, సైంటిస్ట్ గా ఎదిగే అవకాశం ఉందని,శ్రమ శక్తిని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే స్వయం ఉపాధి కోర్సులను అందిస్తున్నారని, యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుందని, చేతివృత్తులు, రైతుల శ్రమశక్తి ద్వారా భారతదేశం ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక ధనిక దేశంగా ఉండేదని, దండయాత్రల వల్ల నష్టపోయామని, ఇప్పుడు మన శ్రమశక్తి వల్ల తిరిగి ధనిక దేశంగా మారుతున్నారు.గొప్ప గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం కన్నా, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధి పొందాలని,చేతివృత్తులతో,శ్రమ శక్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సంస్థలు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 2 శాతం డబ్బులు చట్టపరంగా సేవా కార్యక్రమాలకు ఇవ్వాల్సి ఉంటుందని,వ్యక్తిగత బాధ్యతగా ఆయా సంస్థలు ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. యుద్దాల వల్ల18 సంవత్సరాలు చెల్ల చెదురుగా ఉన్న ఒక చిన్న దేశం వారి రాజ్యాంగంలో భారతదేశ సౌభ్రాంతుత్వం వల్ల మన దేశానికి ఒక పేజీని కేటాయించి గౌరవించిందని అన్నారు.పేషంట్ కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాల కంటే అసిస్టెంట్ డాక్టర్ గాబిరుదు ఇవ్వాలని అన్నారు. అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి..మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్,జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా మండల స్థాయిలోనే ఈ కార్యక్రమాలు కొనసాగడం ప్రశంసనీయం అన్నారు.స్వామి వివేకానంద ఆలోచనలను ఉదహరిస్తూ,తనకోసం మాత్రమే కాకుండా ఇతరుల కోసం జీవించే వారే నిజంగా జీవిస్తున్నారని చెప్పారు.శిక్షణ పొందుతున్న యువత తమ పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి,పూర్తి నిబద్ధతతో చేయాలని సూచించారు.ఏ పని చేసినా 100 శాతం శ్రద్ధతో చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని,సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ శిక్షణ అవకాశాలను మరింత మందికి తెలియజేసి, సమాజంలో సేవా భావం పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఆర్గనైజర్లు రఘుపతి, విజయ, శ్రీకాంత్, శ్యామల, దొరసాని, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి, కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.

# ఎమ్మెస్ లంగర్ బీడీ కంపెనీలో వేతనాలు 26 వేలకుపెంచాలి

-బహుజన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్ధ రాములు

కామారెడ్డి, ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎమ్మెస్, లాంగర్ బీడీ కంపనీ లో పనిచేయు బీడీ కట్టలకు బుర్ర లు (బాక్స్ లు)పెట్టె కార్మికుల కు ,నేలకు ,26000/- జీతం(వేతనాలు) ఇచ్చి ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని శుక్రవారం నిజామాబాదు కంపెనీ యాజమాన్యం కు డిమాండ్ నోటీసు, నిజామాబాదు జిల్లా కేంద్రం లో ఉన్న ఎమ్మెస్, లాంగర్ బీడీ కంపనీ జనరల్ మేనేజర్ లేనందున, కంపనీ హెచ్, ఆర్,శ్రీ, సత్యపాల్ కి డిమాండ్ నోటీసు శుక్రవారం అందజేసిన సిద్ధ రాములు తెలిపారు. అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగారపు యెల్లయ్య లు మాట్లాడుతూ ఎమ్మెస్, లాంగర్ బీడీ కంపనీ నిజామాబాదు హెడ్ ఆఫీసు పరిధిలో, నిజామాబాదు జిల్లా బస్వాపూర్, కామారెడ్డి, జిల్లా పాల్వంచ, నిర్మల్ జిల్లా, దెగామ్, బైంసా, మెదక్ జిల్లా ,నిజాం పేట్, సిద్దిపేట జిల్లా లచ్చపేట్, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ తంగళపల్లి, చంద్ర పేట, తదితర బీడీ సెంటర్ లో పనిచేయు, బీడీ కట్టలకు, బుర్ర లు,(బాక్స్ లు) పెట్టె కార్మికుల, గతంలో మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కమిటీ తో చేసుకున్న,మూల వేతన ఒప్పందం, తేదీ-30-4-2026,సం,నాటికి ముగుస్తుంది, తేదీ-01-05-2026,నుండి నూతన వేతన ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది, అందకాని పైన పెర్కొన్న బీడీ సెంటర్లలో పనిచేయు, బీడీ కట్టలకు, బుర్ర లు (బాక్స్ లు)పెట్టె మహిళ కార్మికుల కు, నెలసరి ఉద్యోగులు గా గుర్తించి, నెల జీతం 26000/-ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, బీడీ ప్యాకర్లు సెంటర్ లో ఎంతమంది ఉంటే అంతమంది, బీడీ కట్టలకు బుర్ర లు పెట్టె కార్మికుల ను బార్తీ చేయాలని, కోంత మంది సెంటర్ మేనేజర్ లు కార్మికుల ను వేధింపులకు గురి చేస్తున్నారు, వారి వేధింపుల నుండి కార్మికుల ను రక్షించాలని, ఆదివారం రోజు పని చేసిన ఎప్పుడూ అయిన ఎక్కువ గంటలు పనిచేసిన ఓటి(అదనంగా)జీతం ఇవ్వాలని,.

**డిమాండ్స్**

1,మీ కంపెనీ లో పనిచేయు, బీడీ కట్టలకు, బుర్ర లు (బాక్స్ లు)పెట్టె కార్మికులకు,నేలకు 26000/-ల జీతం ఇవ్వాలి,

2,బీడీ కట్టలకు బుర్ర లు పెట్టె కార్మికుల కు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలి,

3,బీడీ కట్టలకు బుర్ర లు (బాక్స్ లు)పెట్టె కార్మికుల ను నెలసరి ఉద్యోగులు గా గుర్తించాలి,

4,బీడీ సెంటర్లలో బీడీ ప్యాకర్లు ఎంత మంది ఉంటే అంత మంది ని బుర్ర లు బాక్స్ లు పెట్టె కార్మికుల ను బార్తి చేయాలి,

5,కొన్ని,బీడీ సెంటర్లు లో మేనేజర్లు బుర్ర కార్మికుల ను వేధింపుల గురిచేస్తున్నారు,వారి వేధింపు ఉండాకుడాదు,

బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులకు ప్యాకర్లకు,బట్టి, చటన్ తదితర కార్మికుల కు బేసిక్ వేతనం పై,2%,5 శాతం, బోనస్,8.33,వేతనం కల్పినట్లు,యం,యస్, లాంగర్ బీడీ కంపనీ లో పనిచేయు, బీడీ కట్టలకు బుర్ర లు(బాక్స్ లు)పెట్టె కార్మికుల ముల వేతనం (బేసిక్)లో కల్పి,వేతనా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు,రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగారపు యెల్లయ్య, రాష్ట్ర కోషదికారి, సైయ్యద్, నిజామాబాదు జిల్లా నాయకులు, పోశట్టి,పి ,లావణ్య, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు,

# మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ఎదురుగా జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

-ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రాణత్యాగం చేసిన డ్రైవర్ శంకరన్న గారి ఆశయ సాధన కోసం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో జేఏసీ ఆధ్వర్యములో డిపో ముందు నిర్వహించిన ధర్నాలో ఆర్టీసీ కార్మికులకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. శంకరన్న త్యాగం వృథా కాకూడదని, కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించి తక్షణమే చర్చలు జరిపి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న కార్మికులకు పూర్తి మద్దతు ఉంటుందని వారి హక్కుల సాధన వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎండి మోశినలి, ఎం.డి. ఇలియాస్ ఖాన్, ఎం.డి. మగ్దుంపాషా, ఎం.డి.మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, సిపిఐ పార్టీ వస్కుల మట్టయ్య, బంటు వెంకటేశ్వర్లు, గడ్డం దీపిక విజయ్, వింజం శ్రీధర్, లావూరి సుధాకర్, తీరంశెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం యాదవ్, సందేశి అంజన్ రాజు, ఎర్రమళ్ళ దినేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, దైవ సత్యం, దైద వెంకటేష్, సిరసనగండ్ల ఈశ్వర చారి, కూరపాటి సాంబశివరావు, బంటు నాగయ్య, తిరుపతిరావు, మాలి ధర్మ పాల్ రెడ్డి, ఎక్క మనిదీప్ , ఎండి గాయాజ్,ఆయిల్ శ్రీను, కందగట్ల అశోక్, ఖాజా, మర్రి అంజిబాబు, గౌటే కనకయ్య, పల్నాటి జానకి రెడ్డి, వల్లంపట్ల వినోద్, మాలోతు శ్రీను నాయక్, రమావత్ భీమ్లా నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, సాదినేని శ్రీనివాస్, నూనె రవికుమార్, సైదులు,సలీం, చిమట వెంకట రాములు, చిరుమామిళ్ల వేణుగోపాలరావు, ప్రకాష్ నగర్ శ్రీను, రమావత్ వినోద్ నాయక్, ఎండి అలీమ్, రమేష్, కుర్ర చిన్న నాయక్ ఆర్టీసీ కార్మికులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దమ్మపేట గ్రామసభ నిర్వహణ

-పరిష్కారమయ్యే సమస్యలపై దృష్టి సారించాం, మరికొన్నింటికి సమయం పడుతుంది
-సర్పంచ్ రమాదేవి

తెలంగాణ పత్రిక/దమ్మపేట (ఏప్రిల్ 24)





దమ్మపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్ అధ్యక్షతన గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉదయం 9 గంటలకు జరగవలసినప్పటికీ కోరం లేకపోవడంతో, సమావేశాన్ని వాయిదా వేసి మధ్యాహ్నం 3 గంటల తర్వాత నిర్వహించారు. ఈ సమావేశంలో ముందస్తుగా కార్యదర్శి మాట్లాడుతూ స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీ రాజ్ సంస్థల పాత్రను గుర్తించే లక్ష్యంతో మన దేశంలో ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా నిర్వహిస్తారు అని అదే రోజున గ్రామసభ నిర్వహిస్తారు తెలియజేసి సమావేశంలో పాల్గొన్న ప్రజలను గ్రామ సమస్యలు ఉంటే తెలపాలి అనగా పందూరి వీరబాబు, ఎస్.కే రహీం, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, కారుమూరి సతీష్, కోకిలంపాటి వెంకటేశ్వరరావు తదితరులు సమస్యలు మరియు గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూప కల్పనకు సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల సమయంలో సర్పంచ్ ఇంటి పన్ను కట్టలేని వారికి ఇచ్చిన హామీ విషయంలో కట్టలేనివారు తన దృష్టికి తీసుకువచ్చి నన్ను సంప్రదిస్తే తగు సహాయం చేస్తానని తెలియజేశారు, పంచాయతీ గుమ్మాస్తా గా పనిచేసిన పందేటి చెన్నారావు కుమార్తె తన తండ్రి మరణానంతరం ఆ ఉద్యోగాన్ని తనకు ఇవ్వాల్సిందిగా కోరగా దానికి సర్పంచ్, కార్యదర్శి స్పందించి అప్లికేషన్ పెట్టుకోమని మే 14వ తేదీన జరిగే పంచాయతీ పాలకవర్గ సమావేశంలో చర్చించి తీర్మానంతో కూడిన వివరాలను ఉన్నతాధికారులకు పంపించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉంటే తీసుకుంటాం అని తెలియజేశారు. డ్రైన్ సమస్యను తలెత్తగా ఇప్పటికే డ్రైన్ల పై ఆక్రమణ చేసిన వారికి దుకాణదారులకు నోటీసులు ఇచ్చాము అని తెలియజేశారు జేసిబీ, మనుషులతో శుభ్రం చేయిస్తూ గ్రామంలో మెజార్టీ శాతం పని చేశామని తెలియజేశారు. దమ్మపేట బస్టాండ్ లో దిష్టిబొమ్మగా నిర్మించిన పెట్రోల్ బంకు నిర్మాణాన్ని తొలగించి బస్టాండ్ ప్రాంగణం విశాలంగా ఉండే విధంగా చర్యలు తీసుకోమని కోరగా దానికి స్పందించి ఇప్పటికే తమ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు అని ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు విధివిధానాలు త్వరలో తెలియజేస్తాం అన్నారు. ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న కొత్తపేటకు వెళ్ళే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా మాంసం దుకాణాలు నిర్వహించడంతో కొనుగోలుదారులు మరియు వారి వాహనాలతో ఆ రహదారి గుండా రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలియజేయగా మాంసం దుకాణాల ఏర్పాటుకు స్థల సేకరణ చేస్తున్నాము అని తగు చర్యలు తీసుకుంటామని స్పందించారు. ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో వొక్క మొక్కలు పెంచితే రాకపోకలకు పంచాయతీకి ఆదాయం వస్తుందని అనగా అన్నిరకాల పనికివచ్చే ఉన్నతాధికారుల సూచన మేరకు మొక్కలు వేస్తామని వర్షాకాలంలో వేస్తాం అని తెలియజేశారు. సిమెంట్ రోడ్లు కొలతలు కొలిచారు ఇంతవరకు వేయలేదు అనగా స్పందించి ఎమ్మెల్యే నిధుల కోసం ఎదురుచూస్తున్నాం అన్నారు, పారిశుధ్య పనులలో భాగంగా ప్రతీ నెల జెసిబి తో డ్రైనేజీలు తీపిస్తున్నారు దీనికి పరిష్కార మార్గంగా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలి అనగా పంచాయతీ నిధులు డ్రైనేజీ నిర్మాణాలకు సరిపోవని ప్రభుత్వ నిధులు కోసం ఎదురుచూస్తున్నామని తెలియజేశారు, కొత్త కరెంటు స్తంభాల అవసరం ఉందని తెలియజేయగా స్పందించి కావలసిన వివరాలు నమోదు చేసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి తెలియజేశామని త్వరలోనే మంజూరు అవుతాయి అని తెలియజేశారు. పాలకవర్గ సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పంచాయతీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని, పథకాల అమల్లో పేదవారికి న్యాయం జరిగేలాగా లబ్ధిదారుల ఎంపికను అధికారులు నిర్వర్తించాలని, పాలకవర్గం సభ్యులకు ప్రజలు సహకరించాలని, అందరి సమిష్ట కృషితో గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలి అని తెలియజేశారు. ఈ సమావేశంలో పలువురు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వినతి పత్రాల రూపంలో సర్పంచ్, కార్యదర్శికి అందజేశారు. సమావేశము ముందు వచ్చినా డీపీఓకే సర్పంచ్ సన్మానం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీందర్, జిపిఓ పాపయ్య, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు దారా రాము, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, దాసరోజు సరిత, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి, గ్రామస్తులు పానుగంటి సుబ్బారావు, మేడిది వెంకటరత్నం, గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, తాళ్ళ శంకర్ , పర్సా రామేశ్వరరావు, ఏ.ఎన్.ఎం లు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి





– జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక):

ప్రతి ఒక్క విద్యార్థి తమలోనీ నైపుణ్యాలను గ్రహించి విద్యా, ఎంచుకున్న రంగంలో ఉపాధి అవకాశాలను సాధించి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల విద్యార్థులకు జిల్లా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సంక్షేమ వారోత్సవాలలో నేడు యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, వారిలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు. జిల్లాలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న మీరందరూ ఈ నైపుణ్య అవగాహన సదస్సులో 10వ తరగతి తర్వాత ఏది చదవాలి... తొందరగా ఉపాధి కల్పించడానికి ఎలాంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలని పూర్తి సమాచారాలను ఇక్కడ మీకు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో సిద్దిపేట, కుకునూరుపల్లి, దుబ్బాకలో ఐటిఐలలో నేటి యువతకు ఉపాధి అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి కొత్త కోర్సులను తీసుకువచ్చింది కొత్తగా హుస్నాబాద్ లో సైతం ఐటిఐ సెంటర్ మంజూరు అయిందని వచ్చే అకడమిక్ ఇయర్ వరకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేరడం ద్వారా తక్కువ సమయంలో మంచి ఉపాధి పొందవచ్చని ఇందులో ఇంజనీరింగ్ వాళ్లకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలోను విద్యార్థులకు లభిస్తాయని సూచించారు. 10 వ తరగతి తర్వాత ఇంటర్ డిగ్రీ లాంటి కోర్సులు కాకుండా నైపుణ్య రంగంలో త్వరగా ఉపాధి కల్పించుకోవడం కోసం అనేక కోర్సులు ఉన్నాయని, ఉద్యోగ అవకాశాలు తోపాటు పై చదువులు చదువుకునేందుకు సైతం ఈ కార్యక్రమంలో క్లుప్తంగా తెలుసుకోవాలని సూచించారు. టెక్నికల్ స్కిల్స్ నేర్చుకుని పట్టణాల్లో సైతం పలు కోర్సులు పూర్తిచేసి ఉపాధి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, డిడబ్ల్యుఓ శారద, డిబిసిడిఓ సయ్యద్ రఫీ, డిఎస్సీడిఓ హమీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి విజయ్ భార్గవ్, ఇర్కోడ్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రామానుజ, అడిషనల్ డిఆర్డీఓ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# సీతాలమ్మ మడలేశ్వర స్వామి ప్రతిష్ఠ: ఎమ్మెల్యే కవ్వంపెల్లికి ఆహ్వాన పత్రిక అందజేత

ఇల్లంతకుంట, ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో మే 6 బుధవారం నుంచి మే 9 శుక్రవారం వరకు నిర్వహించనున్న శ్రీ సీతాలమ్మ మడలేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవాలకు మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆహ్వాన పత్రికను రజక సంఘ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ముస్కానిపేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఇల్లంతకుంట సర్పంచ్ ఎం.రాజు, మాజీ ఎంపీపీ వుట్కూరి రమణ రెడ్డి, యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తీక్, వార్డు సభ్యుడు అంతటి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్, చిట్టి ప్రదీప్ రెడ్డి, ఒగ్గు మధు, గ్రామ రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి రవీందర్, నాయకులు దుర్శెట్టి బాలయ్య, సిరికొండ దేవయ్య, లింగంపల్లి లింగం, సిరికొండ బాలరాజు, అంతగిరి శ్రీనివాస్, అంతగిరి హరికృష్ణ, లింగంపల్లి అజయ్, లింగంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

-డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



కామారెడ్డి, ఏప్రిల్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంనిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బంజపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులను కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు చెక్కులు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలుగ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామానికి అదనంగా సెస్ సిబ్బందిని నియమించండి

-కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కరెంటు సమస్య పరిష్కారం కోసం సిరిసిల్ల బోర్డు ఎస్సీ వేణుమాధవ్ ని కలిసి గ్రామంలో ఉన్న కరెంటు సమస్యల కోసం శుక్రవారం రోజున వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వేణుమాధవ్ సానుకూలంగా స్పందించారని మండల కేంద్రం తర్వాత మేజర్ గ్రామ పంచాయతీగా కొత్తపెల్లి ఉంటుందని కావున సెస్ సిబ్బంది అవసరం ఉన్నదని గ్రామంలో జరగబోయే వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా కరెంటు సమస్య రాకుండా చూడాలని కోరడం జరిగిందని తెలిపారు వినతి పత్రం అందించిన వారిలో కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆజాం ఉన్నారు.

## కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు

-40 మంది బీఆర్ఎస్, బీజేపీ నేతలు కాంగ్రెస్‌లో చేరిక



కామారెడ్డి ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన పరిణామం చోటుచేసుకుంది. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీ 24వ వార్డుకు చెందిన దాదాపు 40 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కొత్త సభ్యులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ వైపు వస్తున్నారని తెలిపారు. ఈ చేరిక కార్యక్రమం టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా చేరిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఇంద్రనగర్‌లో జరిగిన ఈ భారీ చేరికలు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి మరింత ఊపునిచ్చినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అనంతరం కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన గడ్డమీది మహేష్ ని డిసిసి అధ్యక్షులు ఏలే మల్లి కార్జున్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## హిందూ సమ్మేళన కమిటీ మండల అధ్యక్షుడిగా పాండు కృష్ణ

దేవరుప్పుల, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల హిందూ సమ్మేళన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. అధ్యక్షుడిగా తోటకూరి పాండు కృష్ణ , ప్రధాన కార్యదర్శిగా ఏలే వీరస్వామి, కోశాధికారిగా బెలిదే నర్సయ్య, ఉపాధ్యక్షులుగా అప్పిడి సోమిరెడ్డి, ఏలే సోమ సుందర్, టి మహేంద్ర చారి, సహాయ కార్యదర్శిలుగా బొజ్జం సుధీర్, గొడిశాల మల్లేష్, ప్రచార కార్యదర్శిగా పెద్దాపురం వెంకటేశ్వర శర్మ, సోషల్ మీడియా కన్వీనర్ గా రెడ్డి రాజుల ఎల్లప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జోగు సుధాకర్, మద్రి మల్లారెడ్డి, కాసారపు సోమిరెడ్డి, వెంకటరెడ్డి, చిలుకూరు ఉమేష్, తోటకూరి మహేష్, గోరోజు మురళి, బుర్ర యాక స్వామి, దుద్దుల భాస్కర్ మద్రిపల్లి మురళి, రామగిరి గణేష్, గుంటి అజయ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీకి ఎన్నికల కన్వీనర్ గా జిల్లా ప్రచారక్ చంద్రశేఖర్ వ్యవహరించారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



భిక్కనూరు ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్, తెలంగాణ ఇంచార్జ్ సుభాష్ యాకర్ కలిసి భిక్కనూరు గ్రామ పంచాయతీ కార్యాలయం సందర్శించారు,ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈచట్టం గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తూ గ్రామాలు మండలాలు మరియు జిల్లాలలో మూడు అంచల వ్యవస్థ స్థానిక సుపరిపాలన వ్యవస్థను అందించడం ముఖ్య ఉద్దేశం అంతేకాకుండా అధికార వికేంద్రీకరణను జరుపుకోవడం, పారిశుద్ధ్యం మౌలిక సదుపాయాలు వంటి స్థానిక అభివృద్ధిలో గ్రామ పంచాయతీల పాత్రను తెలియజేశారు,ఈక్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆర్.జి.పి.ఆర్. ఎస్ జోనల్ కోఆర్డినేటర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,టి.పి.సి.సి రాష్ట్ర కార్యదర్శి బద్ధం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లింగాల రాజబాబు గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్,ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి,వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,గంగల భూమయ్య పార్టీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి రెండు కోట్ల ఎక్స్గ్రేసియా చెల్లించాలి

-వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.....
-ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్ ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.....
-ఏఐఎఫ్టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోదం మల్లేష్



నర్సంపేట ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక

నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్ ఆత్మహత్య యత్నానికి పాల్పడగా హైదరాబాద్ తీసుకు వెళ్లుచుండగా మార్గమధ్యంలోనే మరణించటం జరిగింది. అతనికుటుంభానికి ఎక్స్రేగ్రేషియా 2 కోట్లు చెల్లించాలని, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అలాగే ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్ ను పరిష్కరించాలని, శంకర్ బౌతికగాయన్ని ఆర్టీసీ డిపో ముందుకు నివాళులు అర్పించుటకు అనుమతి ఇవ్వాలని, నర్సంపేట ఆర్టీసీ డిఎం ను సస్పెండ్ చేయాలని ముత్తోజిపేట గ్రామంలో జరిగిన రాస్తారోకో తదితర ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం విప్లవాభివందనాలతో కామ్రేడ్ మోడం మల్లేశం ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

# ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 24:(తెలంగాణ పత్రిక)



పరీక్షల్లో ఫెయిల్ అవుతానని భయంతో ఉరి వేసుకుని ఓ పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి తండాలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...తండాకు చెందిన బానోత్ సాయిప్రియ(17) కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసింది.పరీక్షలు రాసిన నుంచి ఇంట్లో దిగులుగా ఉంటుంది.దిగులుగా ఉంటున్నావని తల్లి లత అడగగా పరీక్షలు సరిగా రాయలేదని ఫెయిల్ అవుతానని భయం వేస్తుంది అని చెప్పింది. ఫెయిల్ అయినా ఏమీ కాదని ధైర్యంగా ఉండమని తల్లి ధైర్యం చెప్పింది. శుక్రవారం తల్లి లత గ్రామ శివారులో ఆరబోసిన వడ్ల కుప్పల వద్దకు వెళ్లింది.ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సాయిప్రియ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాసేపటికి అన్నం తీసుకురావడానికి వచ్చిన సోదరుడు గమనించి తల్లికి, చుట్టూ పక్కల వారికి సమాచారం అందించారు .పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మారుమూల గ్రామాల్లో 'బిఎస్ఎన్ఎల్' సేవలు మెరుగుపరచాలి

ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక ) ఖమ్మం



ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో అధికారులకు సూచించిన టీఏసీ సభ్యులు ఖమ్మం:లి గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలని టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సభ్యులు బిఎస్ఎన్ఎల్ అధికారులను కోరారు. శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో టీఏసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ ఇబ్బందులపై కమిటీ సభ్యులు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, మచ్చా రామారావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనేక అంశాల ప్రస్తావన. కూసుమంచి ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు అత్యంత పేలవంగా ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని, వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ ఖమ్మం కార్యాలయంలో సిమ్ కార్డులు నిరంతరం అందుబాటులో ఉంచాలని కోరారు. ?బోనకల్, చింతకాని మండలాల్లో నెట్‌వర్క్ పరిధిని విస్తరించేందుకు మరిన్ని నూతన టవర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గోవిందాపురం గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అస్సలు అందడం లేదని, అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిశీలించాలని కోరారు. వైరా, బ్రాహ్మణపల్లి, ఉప్పలమడక గ్రామాల్లో నెలకొన్న సిగ్నల్ సమస్యలను పరిష్కరించాలన్నారు. నూతన టవర్ల ఏర్పాటుకు తీర్మానం ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా, నగరంలోని ఇందిరానగర్, గోశాల ప్రాంతాల్లో మెరుగైన సిగ్నల్ కోసం నూతన టవర్ల ఏర్పాటు అంశాన్ని త్వరితగతిన ఆచరణలోకి తేవాలని సమావేశం తీర్మానించింది. అధికారుల అభయం. టీఏసీ సభ్యుల విజ్ఞప్తులపై బిఎస్ఎన్ఎల్ డీజీఎం రాజశేఖర్, ఏజీఎం స్పందిస్తూ.. సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అవసరమైన చోట కొత్త టవర్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాంరెడ్డి సూచనల మేరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, సిగ్నల్, ఇంటర్నెట్ సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# వేసవిలో ప్రజల దాహం తీర్చే చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరం





-పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ఎస్ఐ కూచిపూడి జగదీష్

ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక )

వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రతరం అవుతున్న తరుణంలో ప్రజల దాహం తీర్చేందుకు మేకల తండా గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ గణేష్ సతీమణి జ్యోతి దంపతుల ఆధ్వర్యం లో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి మేకల తండా స్టేజీలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ హాజరయ్యారు. చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఈ చలివేంద్రం బాటసారిలకు వాహనదారులు రైతు కూలీలు విద్యార్థులు ప్రయాణికులకు మంచినీటి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. గుగులోత్ గణేష్ మంచి స్నేహశీలి ఆపద లో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో గణేష్ ముందు వరుసలో ఉంటాడని గణేష్ ని వారు ప్రశంసించారు. గణేష్ లాంటి వ్యక్తిత్వం ఉన్న మంచి మనిషి నీ ఆదర్శంగా తీసుకొని యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, జడల నగేష్, మేకలతండా సర్పంచ్ లక్ష్మి, మేడిదపల్లి సర్పంచ్, మోర అనిల్ రెడ్డి, మేకల తండా ఉప సర్పంచ్ వీరు గ్రామ వార్డ్ మెంబర్లు భూక్య బాలకృష్ణ. బోడ వీరన్న. బోడ శారద. బానోత్ భద్రమ్మ గ్రామ పెద్దలు భూక్య మంగ్యా. బూడియా. హుస్సేన్. హైమావతి. ధరావత్ శక్రు.బోడ సామ్య. బోడ శ్రీను. బోడ రాంబాబు. డిసి శంకర్. అన్వేష్. మోతిలాల్. ఉపేందర్. కాళోజి. బాలాజీ. శంకర్. ఎల్ఐసి శ్రీను. రాజేష్. నాను. బాసు. సాగర్. కోటిరెడ్డి. సురేష్. ఉపేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆర్టీసీ జేఏసీ నేతలతో సమావేశం జరిగింది





ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక )

ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం కాగానే నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య పట్ల మంత్రులు, అధికారులు, జేఏసీ నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణం అత్యంత బాధాకరమని తెలిపారు. వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా ప్రాణం అమూల్యమని, ఆయన మరణంతో ఆ కుటుంబం తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు. ఇలాంటి విషాద సంఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం మరియు కార్మిక సంఘాలు కలిసి కార్మికులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి తప్ప, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని స్పష్టం చేశారు. సమస్య ఎంత క్లిష్టమైనదైనా పరస్పర చర్చల ద్వారా పరిష్కారం కనుగొనవచ్చని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, తెలంగాణలో ఎవరినీ శత్రువులుగా చూడడం తమ ప్రభుత్వ స్వభావం కాదన్నారు. ఆర్టీసీ రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఉందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన సంస్థను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొందని, ఆ సమయంలో కార్మికులు సమ్మెకు దిగినప్పుడు అప్పటి పాలకులు కఠినంగా వ్యవహరించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలా తమ ప్రభుత్వం వ్యవహరించబోదని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు, ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను మరియు ఇతర మంత్రులు బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్ల ఒక కార్మికుడిని కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. ఇది అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.ఆర్టీసీ మనందరి సంస్థ అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా పేదలు, మహిళలకు ఆర్టీసీ ప్రధాన రవాణా సాధనమని, వారిని దృష్టిలో పెట్టుకుని సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్టీసీకి సంబంధించిన పాలనాపరమైన, విధానపరమైన అంశాలపై చర్చించి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించుకుందామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు .ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, దానా కిశోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143